మనం
ఖమ్మం-కొత్తగూడెం
బుధవారం | 3 | జనవరి | 2018 | పేజీలు : 16



సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడ

వివరాలు 2లో..

సిండి కేటు!







ఖమ్మం, జనవరి 2, మనంన్యూస్:
జిల్లాలో మద్యం దుకాణాల వ్యాపారులు సిండికేట్ గామారి జోరుగా మద్యం విక్రయాలు చేస్తూ ఎమ్మార్పీ ధరలకంటే అధికంగా రెండు, ఐదుగా ఏకంగా రూ.10 పెంచారు. నిన్నటి వరకు పోటీలు పడి ఒకరికంటే మరొకరు వారి ఆదిపత్యాన్ని చాటుతూ ఎడమోహం, పెడ మోహంగా ఉన్న కొందరు వ్యాపారులు రాత్రికి రాత్రే మిలాకత్ అయ్యారు. ఇక ముందు మద్యం ప్రీయుల నుంచి దర్జాగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.జిల్లాలో 52 మద్యం దుకాణాలు ఉండగా ఏజెన్సీ ప్రాంతాలు మినహా పట్టణంతో పాటు మండల్లాలోని మద్యం దుకాణ వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. ఎన్నికల సంవత్సరం పేరుతో

మిగతా 2 పేజిలో..

- మద్యం ధర.. మందుబాబులుకు గుండెదడ
- మద్యం వ్యాపారుల ఇష్టారాజ్యం
- ఉన్న ధరకు కొసరుతో ఎసరు
- సిండికేట్‌గా మారి గ్రామాలకు తరలింపు
- జిల్లాలో చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు!

ప్రాజెక్టుల భూ సేకరణకు రూ.110 కోట్లు

- జాలిముడి ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కోరిన కలెక్టర్ లోకేష్‌కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

ఖమ్మం బ్యూరో, మనం న్యూస్ : జిల్లాలో ఎస్ఆర్ఎస్‌పి, భక్త రామదాసు ప్రాజెక్టుల భూసేకరణకు ప్రభుత్వం విడుదల చేసిన రూ.123 కోట్లకు గాను 110 కోట్లు ఖర్చు చేసినట్లు కలెక్టర్ డిఎస్ లోకేష్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో జరుగుతున్న ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించి ఇప్పటి వరకు చేపట్టిన భూ సేకరణ, ఖర్చు చేసిన నిధులు, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకనూ మార్చి నాటికి అవసరమైన నిధులు తదితర అంశాలపై మంగళవారం రాష్ట్ర నీటిపారుదల

– మిగతా 2 పేజిలో..

టీఆర్ఎస్ పాలన మాటలకే పరిమితం

టీమాస్ ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే

ఖమ్మం జనవరి 2, మనం న్యూస్ : నాలుగేండ్ల టీఆర్ఎస్ ప్రభుత్వ పాలన మాటలలో గొప్పగా ఉందని, చేతల్లో శూన్యమైందని, ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని టి.మాస్ జిల్లా కన్వీనర్ యర్రా శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక 48వ డివిజన్‌లో సాయిబాబా టెంపుల్ సెంటర్‌లో టి.మాస్ డివిజన్ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ

– మిగతా 2 పేజిలో..



త్రీటౌన్‌లో టి.మాస్ నాయకుల సర్వే

జీవన్‌లో పురుడు పోసారు....జాబిలిలో ప్రాణం నిలబెట్టారు



చిన్నారులతో తల్లితండ్రులు వైద్యులు

ఒకేకాన్పులో నలుగురు పిల్లలు

వివరాలు 2 లో

సిండి 'కేటు' !

మొదటిపేజీతరువాయి

మద్యం దుకాణాల వ్యాపారులు ఒక్కొక్కరు సుమారు 25 నుండి 40 షాపుల వరకు టెండర్ వేసీ నప్పటకి కొంత మందిని లక్కీ వరించిక పోయినప్పటికి కొందరు వాయపారులు వారీ

ప్రాతినిధ్యం కాపాడుకునేందుకు లక్కీ వరించిన వారి నుండి మండలాల అర్ధిక లాభదాయాకాన్ని బట్టి రూ.50 నుండి 80 లక్షలు వరకు ముట్ట చెప్పి మద్యం దుకాణాలు దక్కించుకున్నారు.లక్షలు పోసీ మద్యం దుకాణాలను దక్కించుకున్న కొంత మంది వ్యాపారులు ఎలాగైన పొగుట్టుకున్న సొమ్మును రాబట్టు కునేందుకు సిండికేట్‌గా మారి అధిక ధరలకు విక్రయాలు చేపడుతున్నారు.ఒకే సంవత్సరంలోనే పొయిందంతా తిరిగి రాబట్టు కునేందుకు ఎత్తులు వేస్తున్నారు.గ్రామాల్లోని బెల్టు షాపుల వ్యాపారులనుండి ఒక క్వాటర్‌కు రూ.20 ఎక్కువ తీసుకుంటున్నారు.ఇటివలే మద్యం ఎమ్మార్పి ధరలకంటే రూ.10 రేట్లు పెరిగినప్పటికి వ్యాపారులు మరో 10 అధనంగా పెంచారు.

మద్యం వ్యాపారుల ఆదిపత్యంతో అధికమౌతున్న బెల్టుషాపులు...

గ్రామాల్లో మద్యం వ్యాపారం జోరుగా కొన సాగుతూ ఏరులై పారుతుంది. నాడు పచ్చని సంసారాల్లో నాటుసారా చిచ్చు రేపి కుటుంబాలు చితికిపోతున్నాయని ప్రభుత్వం గుడుంబాను నియంత్రిచితే ప్రస్తుతం మద్యం వ్యాపారులు పోటి తత్వంతో గ్రామాల్లో అడుగడుగునా బెల్టు షాపులు పుట్టుకొస్తూ మద్యం అధిక మౌవడంతో చిన్న,చిన్న గ్రామాలు చితికి పోతున్నాయి.మద్యం విక్రయాలు పెంచేందుకు మండల కేంద్రంలోని మద్యం వ్యాపారులు గ్రామాలు పంచుకొని ప్రత్యేక వాహనాల ద్వారా మద్యం తరళిస్తూ విక్రయాలును పెంచుకుంటున్నారు.కొంత మంది వ్యాపారులు అత్యాశకు లోనై వారి అనుచరులతో బెల్టు షాపులు తెరిపిస్తూ అధిక మోత్తంలో మద్యం డంప్ చేస్తూన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.అంతే కాకుండా బెల్టు షాపులపై దాడులు జరిగిన మద్యం సీజ్ చేసిన షాపు నిర్వాహకులదే పూర్తి భాధ్యతగా డీల్ కుదుర్చుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తూన్నాయి.దింతో గ్రామాల్లో మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు గా వర్ధీల్లుతుంది.

చొద్యం చూస్తున్న సంబందిత అధికారులు ...

జిల్లాలో మద్యం విక్రయాలు నిభంధనల ప్రకారం జరుగేలా చర్యలు చేపట్టాల్సీండగా సంబందిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు.జిల్లాలో రాత్రికి రాత్రే సిండీకేట్ గా మారి ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపడుతుంటే చోధ్యం చూస్తున్నారని మద్యం బాబులు మండి పడుతున్నారు.

టీఆర్ఎస్ పాలన మాటలకే పరిమితం

మొదటిపేజీతరువాయి

ఖమ్మం నగరంలో మమత హాస్పటల్ రోడ్, లకారం చెర్వు అభివృద్ధిపై పెడు తున్న శ్రద్ధ ప్రజా నివాస ప్రాంతాల్లో రోడ్లు, డ్రయినేజీలు, ఇతర సమస్యలపై ఎంఎల్ఏ, మంత్రి మేయర్‌కు లేదన్నారు. ప్రజా ఉపయోగ పని చేసేలాగా ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చేందుకు టి.మాస్ ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 48 డివిజన్‌లో పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయి. అండర్ బ్రిడ్జి సమస్య పరిష్కారం కావడం లేదని స్థానికులు తెలిపారు. మేకల నారాయణనగర్, గణేష్ నగర్, మజీద్ వెనుక, వెంకటేశ్వర నగర్, పద్మావతి నగర్‌లలో లింక్ రోడ్లు, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, డ్రయినేజీలను నిర్మించాలని తెలిపారు. పార్క్ ఏరియాలో శానిటేషన్ వర్కర్లను కేటాయించాలని కోరారు. రైల్వే ట్రాక్ పక్కన ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని గ్రీన్‌బెల్ట్ చేయాలని, వాకర్స్‌కు, సీనియర్ సిటిజన్స్‌కు సిట్టింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి టి.మాస్ ఉద్యమిస్తుందని యర్రా శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం త్రీటౌన్ కార్యదర్శి టి.లింగయ్య, డి.రవి, టి.మాస్ నాయకులు శీలం వీరబాబు, ఎస్‌కె ఖాసీం, యడ్లపల్లి లక్ష్మయ్య, శాబాసు వెంకటరమణ, పిట్టల చంద్రశేఖర్, ఉదయగిరి రంగయ్యనాయుడు, వి.వెంకటనర్సయ్య, పాటిబండ్ల కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, కందుల శ్రీధర్, పావూరి నాగేష్, పి.బాలాజీ, కుంచాల వెంకట్రాములు, డేగా బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడ

ఖమ్మం జనవరి 2, మనం న్యూస్ : 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఖమ్మం ఎంఎల్‌ఏ పువ్వాడ అజయ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. సిఎం నివాసంలో ఎంఎల్‌ఏ కలిసి ఖమ్మంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నివేదించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలు పూర్తి స్తాయిలో అమలు జరుగుతున్నట్లు వివరించారు. దాదాపు 800 కోట్ల పనులు జరుగుతున్నాయని, అందుకు మంజూరు చేసినందుకు సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు 1300కు పైగా అందజేశామని, ఇటీవల 315 చెక్కులను లబ్ధిదారుల ఇంటికే వెళ్లి అందచేసినట్లు తెలిపారు. ఖమ్మం అభివృద్ధికి ప్రభుత్వంచూపు తున్న సహకారం ఖమ్మం ప్రజలు మరువరని అన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రతి గడపకూ అందించేందుకు కృషి చస్తామన్నారు. ఈ నూతన సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వానికి శుభ పరిణామాలు మెండుగా ఉటాయని ఆకాంక్షించారు.

ప్రాజెక్టుల భూ సేకరణకు రూ.110 కోట్లు

మొదటిపేజీతరువాయి

శాఖ పిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎస్‌కె జోషి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా వివరాలను వివరించారు. తొలుత వీడియో కాన్ఫరెన్స్‌లో జోషి మాట్లాడుతూ నీటి పారుదల ప్రాజెక్టుల భూసేకరణ నిమిత్తం జిల్లాకు విడుదల చేసిన నిధుల ఖర్చు, చేపట్టిన భూసేకరణ వివరాలను వెంటనే సమర్పించాలన్నారు. భూసేకరణకు సంబంధించిన సమగ్ర సమాచారంతో పాటు ఖర్చు చేసిన నిధుల వివరాలను సహాయ, పునరావాస కమిషనర్ వారికి రేపటి లోగా సమర్పించాలని కలెక్టర్‌కు వివరించారు. భూసేకరణకు సంబంధించి, గ్రామాల సర్వే నెంబర్లు వారీగా పూర్తి సమాచారాన్ని భద్రపర్చాలని సూచించారు. నిర్దేశించి 1 నుండి 3 వరకు గల పట్టికలలో ఆయా అధికారులు తమ సమాచారాన్ని సమర్పించాలన్నారు. నిధులు కేటాయింపు ఖర్చు, ఇతర జిల్లాలకు బదిలీ చేసిన నిధులు, జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టుల వివరాఉల, దానికి గాను సేకరించిన భూ వివరాలను కలెక్టర్లు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రాజెక్టుల వారీ వివరాలను చీఫ్ ఇంజనీర్లు సమర్పించాలని సూచించారు. భూసేకరణకు ఇస్తున్న పేపర్ నోటిఫికేషన్, గెజిట్ ప్రచురణ అంశాలపై పిన్సిపల్ సెక్రటరీ జోషి చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన 123 కోట్లకు గాను 110 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎస్ఆర్ఎస్‌పికి సంబంధించి 910 ఎకరాలు, భక్తరామదాసుకు 123 ఎకరాలను భూ సేకరించినట్లు వివరించారు. ఇంకనూ 16 ఎకరాలు సేకరించాల్సి ఉందన్నారు. దీంతో పాటు జిల్లాలో మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి జాలిముడి, బుగ్గవాగు, ఎన్‌టిఆర్ కెనాల్‌కు సంబంధించి భూ సేకరణ గురించి కలెక్టర్ వివరించారు. జాలిముడి, ఎన్‌టిఆర్ కెనాల్‌కు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తయిందని, దీనికి సంబంధించిన నిధులు విడుదల చేయాలని కలెక్టర్ కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఆర్ఎస్‌పి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డిఇ శ్రీనివాసులు, భక్తరామదాసు ప్రాజెక్టు డిఇ రామకృష్ణ, సీతారామ ప్రాజెక్టు డిఇ రాందాసు, భూ సేకరణ విభాగపు డిప్యూటీ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

జీవన్‌లో పురుడు పోసారు....జాబిలిలో ప్రాణం నిలబెట్టారు




ఒకేకాన్పులో జన్మించిన పిల్లలు



డాక్టర్‌ను అభినందిస్తున్న తాహసీల్దార్

మనం బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం, జనవరి2: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జీవన్ హాస్పిటల్‌లో ఆరుదైన విషయం చోటుచేసుకుంది . క్రిందటి సంవత్సరం డిసెంబర్ 13న ఓ గిరిజన యువతికి ఒకేకాన్పులో నలుగురు శిశువులు జన్మించారు. వివరాల్లోకి వెళితే చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతం ఐన జీడిపల్లి గ్రామానికి చెందిన పండా రామయ్య, కామేలకు నలుగురు పిల్లలు ఒకేకాన్పులో జన్మించారు. గతంలో ఈమెకు రెండుసార్లు పిల్లలు పుట్టి చనిపోయారు. మారువమూల ప్రాంతాల్లో సేవలందించే యంయస్ఎఫ్ అనే స్వచ్ఛంధ సంస్థ మరోసారి గర్భవతి అయిన కామేను భద్రాచలంలోని జీవన్ హాస్పిటల్‌కు తరలించారు వీరికి పరీక్షలు నిర్వహించిన డాక్టర్ స్పంధన డెలివరీకి ఏర్పాటు చేసారు. తనే విస్తుపోయేలా ఒకేకాన్పులో నలుగురు పిల్లలు జన్మించారు. దీనితో దగ్గరలో ఉన్న పిల్లల వైధ్యుల సలహాతో తమ సొంత అంబులెన్స్‌లో ఖమ్మంలోని జాబిలి హాస్పిటల్‌కి తరలించారు. పుట్టిన శిశువులు కేజీ లోపే బరువు ఉండటంతో వారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండాలనే పట్టుదలతోజాబిలి వైధ్యశాల డాక్టర్ మోపర్తి సురేష్ బాబు వైద్యం నిర్వహించారు. చిన్నారి శిశువులు కేజీ పైగా బరువు పెరిగేలాచేసి వారికి ఎలాంటి ప్రాణహాని లేదని నిర్ధారించుకున్నాక భద్రాచలం జీవన్ హాస్పిటల్‌కు తరలించారు.మంగళవారం జీవన్ హాస్పిటల్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ స్పందన మాట్లాడుతూ వైద్యచరిత్రలో ఒకే కాన్పులో నలుగురు జన్మించటం అరుదైన సంఘటన అన్నారు. పుట్టినప్పుడు శిశువులు చాలా బలహీనంగా ఉన్నారని పిల్లల వైద్యులను సంప్రధించి ఖమ్మం పంపించామన్నారు. ఒక్కోశిశువు ఆరోగ్యంగా ఉండాలంటే ఒక్కొక్కరికి నాలుగు నుంచి ఐదు లక్షలు ఖర్చు అవుతుందని నలుగురుకీ కలిపి 16లక్షలు పైన అయ్యేదని కానీ వీరు ఆదివాసీలు అవ్వటం, ఆర్ధికస్థోమత లేకపోవటంతో మానవతా హృదయంతో స్పందించిన జాబిలి వైధ్యులు ఎలాంటి ఫీజులూ తీసుకోకుండా పూర్తిగా ఉచిత వైద్యం చేసారన్నారు. సహజంగా ఒకేకాన్పులో నలుగురు ఆపై ఎందరు జన్మించిన అందరూ క్షేమంగా ఉండటం ఉండదన్నారు. కానీ నలుగురు శిశువులు క్షేమంగా ఉండటం డాక్టర్ సురేష్‌బాబు చలువే అని ఆమె కొనియాడారు. ఒకే కాన్పులో నలుగురు పిల్లలు జన్మించారనే విషయం మీడియా ద్వారా దేశంలోని చాలా మందికి తెలిసిందన్నారు. దీంతో పిల్లలు లేని దంపతులు ఎందరో దత్తత తీసుకోవడానికి ప్రయత్నించారని కానీ తల్లితండ్రులు అందుకు అంగీకరించకుండా తమ మాతృత్వాన్ని చాటుకున్నారుని అన్నారు. భద్రాచలం తాహసీల్దార్ రామకృష్ణ జీవన్ హాస్పిటల్‌కు వచ్చి స్పందనను, హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. కష్టపడి చదివి డాక్టర్ అయిందని కష్టం విలువ తెలిసిన ఆమె నిరుపేదలైన ఆదివాసీ గిరిజనులకు ఉచిత వైద్యం అంధించి తన హృదయ స్పందనను చాటుకుందన్నారు.

మిత్రపక్షాల మద్దతుతో టీడీపీ అభ్యర్థి నామినేషన్ దాఖలు



నామినేషన్ వేయుటకు ర్యాలీగా వెళ్తున్న నాయకులు

భద్రాచలం,జనవరి2, మనం న్యూస్: భద్రాచలం లోని 7వ వార్డుకు జరుగుతున్న ఉపఎన్నికలలో టిడిపి అభ్యర్థి తాటి సావిత్రికి కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీల మద్దతుతో మంగళవారం నామినేషన్ పత్రాలు ధాఖలు చేసారు. ఈ సందర్భంగా టిడిపి తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి కొడాలి శ్రీనివాస్ మాట్లాడుతూ టిఆర్‌యస్ ప్రభుత్వం అధికార దాహంతో సంవత్సర కాల పదవికి ప్రజాధనం ఖర్చు చేయడం అవసరమా అని ప్రశ్నించారు. గతంలో 7వ వార్డు టిడిపి గెలుపొందిన వార్డని కొన్ని కారణాలతో రాజీనామా చేయడం వలన ఉప ఎన్నిక ప్రక్రియ జరుగుతుందని, టిడిపి పార్టీ అన్ని పార్టీలనూ సంప్రదించి ఏకగ్రీవంగా ఎన్నుకొనుటకు అడిగామన్నారు. కానీ టిఆర్‌యస్ పార్టీ అధికార దాహంతో ఆ పార్టీ అభ్యర్థిని ఖరారు చేయటం టిడిపి మిత్రపక్షాల అభ్యర్థిగా తాటి సావిత్రితో నామినేషన్ వేసామన్నారు, టిఆర్‌యస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ పాలనే మా అభ్యర్థి గెలుపుకు దోహదం చేస్తుందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్‌యస్ ప్రభుత్వం ఓటమి తప్పదని ఈ ఉప ఎన్నిక పరిధిలోని ఓటర్లందరూ మిత్రపక్షాలు బలపర్చిన టిడిపి అభ్యర్థికి ఓటువేసి, బ్రహ్మాండమైన మెజార్టితో గెలుపించవల్సిందిగా కోరారు. టిడిపి అభ్యర్థికి మద్దతిచ్చిన కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. నామినేషన్ వేయటానికి వెళ్ళిన వారిలో టిడిపి పట్టణ అధ్యక్షులు యస్‌కె పాషా, కొమరం ఫణీశ్వరమ్మ, కుంచల రాజారాం, కంబంపాటి సురేష్, కాంగ్రెస్ పార్టీనుండి బొలిశెట్టి రంగారావు, తాండ్ర నర్సింహారావు, చింతిర్యాల రవికుమార్, సరేళ్ల నరేష్, తమ్మళ్ల రాజేష్, వసరంతాల రాజేశ్వరి, నాగమణి, సిపిఐ నుండి సునీల్, సాయి,నాయుడు తదితరులు ఉన్నారు.

రాడ్‌బెండింగ్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మనం న్యూస్, ఖమ్మం : స్థానిక జెడ్పీ సెంటర్ అడ్డాలో రాడ్ బెండింగ్ మేస్త్రీ అండ్ వర్క ర్స్ యూనియన్(సిఐటియు) అనుబంధంతో క్యాలెండర్, డైరీని ప్రముఖ తిరుపతి స్టీల్ అధినేత టి.నరేష్ విష్కరించారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా నాయకులు టి.లింగయ్య, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పి.వెంకన్న, కె.చంద్రశేఖర్‌రావు, గౌరవ అధ్యక్షులు ఎన్.ప్రాంచెస్, కోశాధికారి యు.ప్రభాకర్, సహాయ కార్యదర్శి ఇ. ఇసాక్, యు.వాస్, రాజా నాగేశ్వరరావు, ఏసు, చిన్న కృష్ణ, యల్లయ్య, బాల కృష్ణ, శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు, కె.వెంకన్న, కె.శ్రీను పాల్గొన్నారు.

సిఐటియు క్యాలెండర్ ఆవిష్కరణ

సిఐటియు ఆధ్వర్యంలో ఖమ్మం టూటౌన్ కమిటీ రూపొందించిన కార్మిక అమరవీరుల ఖమ్మం టూటౌన్ కమిటీ రూపొందించిన ఖమ్మం అమ రవీరుల క్యాలెండర్-2018ని మంగళవారం స్థానిక మంచికంటి భవన్‌లో ప్రముఖ వైద్యులు భారవి, చల్లగుళ్ల రాకేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్లు జాబిశెట్టి గౌతమ్, ఫిజియో లైఫ్ అనిల్, అమ్మ మల్లి ఖార్జున్, సాయిమారుతి రఫి, సిఐటియు టూటౌన్ అధ్యక్షులు కె.గురుమూర్తి, కార్య దర్శి తాళ్లూరి రాము, నాయకులు ఎస్‌కె పాషా, బి.వెంకటకుమార్, లక్షీమ నారాయణ, సైదులు, రాము తదితరులు పాల్గొన్నారు.

టి.మాస్ మండల కన్వీనర్‌గా చంద్రశేఖర్



వేంసూరు జనవరి 2, మనం న్యూస్ : తెలంగాణ సామాజిక సం ఘా ల ఐక్యవేదిక(టి.మా స్) వేంసూరు మండల కన్వీనర్‌గా మల్లూరు చంద్ర శేఖర్ ఎన్నికయ్యారు. మండల కమిటీ సమావేశం యర్రా రామయ్య భవనంలో మం గళవారం జరి గింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు బత్తుల లెనిన్ మండల కమిటీని ప్రకటించారు. కన్వీ నర్‌గా చంద్రశేఖర్, మండల కమిటీ స భ్యులుగా ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు కిన్నెర వెం కటరమణ, నాయి బ్రా హ్మణ సంఘం అధ్యక్షులు గుంజల నాగేశ్వరరావు, రజక సంఘం నాయకులు తాళ్లూరి రామారావు, వాల్మీకి బోయిన సంఘం నాయకులు మధుసూదన్‌రావు, మూడు రాము, కొచ్చెర్ల సుందర్‌రావు, విశ్వబ్రాహ్మణ సంఘం రాంపల్లి కృష్ణమాచారి, భవన నిర్మాణ సంఘం శేషయ్య, రైతు సంగం నాయకులు కొత్తా సత్యనారా యణ, అర్వపల్లి జగన్ మోహన్‌రావు తదితరులు ఎన్నికయ్యారు.

గాంధీచౌక్‌లో అష్టలక్ష్మీ వైభవ దీపిక



గాంధీచౌక్‌లో అష్టలక్ష్మీ వైభవ దీపిక మహిళ భక్త బృందం

ఖమ్మం జనవరి 2, మనం న్యూస్ : ఖమ్మంలోని గాంధీచౌక్ ప్రాంతంలో అష్టలక్ష్మీ వైభవ దీపిక మహిళ భక్త బృందం ఆధ్వర్యంలో గోవిందనామ స్మర ణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అష్టలక్ష్మీ వైభవ దీపిక పట్టణంలోనే అందరికీ ఆధ్యాత్మిక కార్యక్రమాలను అందించే విధంగా రూపుదిద్దుకుంది. అనంతరం విజయగణపతి ఆలయంలో ఆంగ్ల నూతన సంవత్సరం లోకక్షా ణార్థం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణాన్ని చేశారు. ఈ కార్యక్ర మంలో అష్టలక్ష్మీ వైభవ దీపిక బాధ్యులు బిజ్జాల దుర్గ, కోదుమూరి మాధవి, హర్కార లలిత, కోటంరాజు కుముదిని, అనుమల రాణి, పసుమర్తి పద్మజ, కోదమసింహం భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు.

7న చలో హైదరాబాద్



సమావేశంలో మాట్లాడుతున్న రేగండ్ల కొండలు

ఖమ్మం జనవరి 2, మనం న్యూస్ : చాకలి కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలంటూ జనవరి 7న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని చాకలి ఎస్సీ సాధన సమితి పట్టణ అధ్యక్షులు రేగండ్ల కొండలు పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాకలి కులాన్ని ఎస్‌సిలో చేర్చాలని రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీలక్ష్మీ జూన్ 2న భద్రాచలం నుండి మహాపాదయాత్ర ప్రారంభించారని, ఈ యాత్ర జనవరి 7న సరూర్‌నగర్‌కు చేరుతుందని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభలకు చాకలి కులస్తులు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో కన్వీనర్ సట్టు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి మిట్టపల్లి గణేష్, 46వ డివిజన్ అధ్యక్షులు కొత్తకొండ్ల కొండలు, నగర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

44వ డివిజన్‌లో ప్రజా సమస్యలపై సర్వే

ఖమ్మం జనవరి 2, మనం న్యూస్ : టి.మాస్ త్రీటౌన్ కమిటీ ఆధ్వర్యంలో 44వ డివిజన్‌లో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టి.మాస్ నాయకులు మాట్లాడుతూ టి.మాస్ అంటే ఏ ఒక్క రాజకీయ పార్టీకి, ఏ ఒక్క కులానికీ చెందినది కాదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక, ప్రజా సంఘాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పత్తి పాక నాగసులోచన, వాసంశెట్టి వీరభద్రం, బెదద సత్యనారాయణ, చీకటిమళ్ల శ్రీనివాసరావు, వేల్పుల నాగేశ్వరరావు, పాశం సత్యనారాయణ, గజ్జి సూరి బాబు, మల్లెల బ్రహ్మచారి, దాదె రామనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

లోడిగ వెంకన్న యాదవ్‌కు ఘనసన్మానం



వెంకన్నను సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మం జనవరి 2, మనం న్యూస్ : అఖిల భారత యాదవ్ మహా సభ జిల్లా కార్యాలయంలో జీవిత బీమా సంస్థలో పని చేస్తున్న లోడిగ వెంకన్న యాదవ్‌ను మంగళవారం సన్మానించారు. 120 దేశాలు పాల్గొనే మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి అమెరికాకు ఎంపికైన వెంక న్నని అఖిలభారత్ యాదవ్ మహాసభ ఆధ్వర్యంలో పొదెల సతీష్ అధ్యక్ష తన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిలకల వెంకటనర్సయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి సింగాల భిక్షం మాట్లాడుతూ లోడిగ వెంకన్న ఈ ఘనత సాధించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్ష కార్యదర్శులు చింతల చేరింత లక్ష్మీ, కనకబండి విజ యలక్ష్మీ, జడ మల్లేష్, బొల్లి కొమరయ్య, మేడో బోయిన నగేష్ యాదవ్, తెల్లబోయిన రమణ, వాకదాని శ్రీనివాస్, మేడుదల దుర్గేష్, బారి నాగేశ్వ రరావు, బాబు, పొదిల భూషణ్, జాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

టి.వెంకటాపురం సర్పంచ్‌కు ఘనసన్మానం



సర్పంచ్‌ను సన్మానిస్తున్న చర్చి పెద్దలు

కల్లూరు రూరల్, జనవరి 2, మనం న్యూస్ : మండలంలోని తాళూ రు వెంకటాపురంలో ఆర్‌సిఎం చర్చిలో నూతన సంవత్సరం సందర్భంగా సర్పంచ్ జయలక్ష్మీని, తల్లాడ మండల బస్వాపురం గ్రామానికి చెందిన శీ లం కృష్ణారెడ్డి, సంఘం సభ్యులు, జోసఫ్ యూత్ సభ్యులు ఘనంగా స న్మానించారు. అనంతరం మరియ దళం మహిళా సభ్యులు కోలాటాలతో మైమరిపింపచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు ఎం.శౌరి, పి.ప్ర కాశం, వి.రాంబాబు, కె.సామ్యేలు, మరియ దళం సభ్యులు బీరెల్లి రాహే లు, కందిమళ్ల మరియమ్మ, మర్సకట్ల మరియమ్మ, ఎం.మేరమ్మ, వినుకొం డ అంథోనమ్మ, జోసఫ్ యూత్ సభ్యులు కె.నాని, పి.అనిల్, పి.చైతన్యం, కందిమళ్ల సుదర్శన్, కుటుంబరావు, జోజి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలి

ఎంపిడివో పి.విజయ, తహసీల్దార్ వేణుగోపాల్



కామేపల్లి జనవ రి02 ,మనం న్యూస్ : విద్యా ర్థులకు నాణ్యమైన వి ద్య ను అందించాలని ఉపా ధ్యాయులకు కామేపల్లి ఎంపిడివో పి.వి జ య ,తాహశీల్దార్ టి.వేణు గో పాల్,ఎంఇవో పి.ప్రస దా రావులు పిలు పుని చ్చా రు.మంగళవారం కామేపల్లి ప్రాథమిక పాఠశాలలో గత కొద్ది రోజులుగా మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలను పరిష్కా రించేందుకు వారు వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యా హ్న భోజన వర్కర్లు విద్యా ర్థులకు నాణ్యమైన ఆహారాన్ని వండి అందించా లని,ఐక్యంగా కలిసి మెలసి వర్కర్లు విధులుగా నిర్వహించాలని,విద్యార్థుల ఎదుట వర్కర్లు క్రమశిక్షణ కలిగి ఉండాలని సలహాలు,సూచనలు అందిం చారు.ఉపాధ్యాయులు విద్యా ర్థులకు నాణ్యమైన విద్యతో పటు ఆటపా టలతో కూడిన విద్యను అందిం చాలని కోరారు.విద్యార్థులకు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించే విధంగ కృషి చేయాలని పిలుపు నిచ్చా రు.ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ అజ్మీరా హరినా యక్,ఆర్‌ఐ వి.వెంకన్న,విఆర్‌వో నాగేశ్వరావు,విఆర్‌ఏ కె.శ్రీనివా స్,మల్లి ఖార్జున్, ప్రధానోపాధ్యాయులు జాన్సీలక్ష్మీభాయి,ఉపాధ్యాయురాలు రేవ తి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి

మర్లపాడు గ్రామ సభలో గ్రామస్తుల వినతి



కల్లూరు రూరల్ జనవరి 2, మనం న్యూస్ : మండలంలోని తెలగవ రం-మర్లపాడు గ్రామంలో మంగళవారం జరిగిన గ్రామ సభలో గ్రామస్తు లు అనేక సమస్యలపై గళమెత్తారు. కార్యదర్శి జినుగు సీతారాములు, సర్ప ంచ్ చిమిరాల సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని సమస్యలనూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడలేదని పేర్కొన్నారు. మర్లపాడు ఊళ్లో నుం చి ఎస్‌సి కాలనీకి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ఎస్‌సి కాలనీలో రోడ్ల పరిస్థితి బాగా లేదని వాటికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. పాఠశాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. జినుగు సీతారాములు మాట్లాడు తూ అంగన్‌వాడీ సెంటర్ల వివరాలు, వాటిలో లోపాలను, ఆశావర్కర్ల పని తీరు, విధి విధానాలను గ్రామసభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగ న్‌వాడీ టీచర్లు సత్యవతి, పుష్పలత, వెంకటమ్మ, దీపికరాజు, ఫీల్డ్ అసిస్టెం ట్ వెంకటరత్నం, పంచాయతీ గుమ్మస్తా మురళి తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో దివ్యాంగుల బస్‌పాస్ మేళా

తల్లాడ జనవరి 02 మనం న్యూస్: తల్లాడ మండలంలో దివ్యాంగులకు సత్తుపల్లి ఆర్టీసీ డీపో వారు ఈ నెల 5వ తేదీన శుక్రవారం ఉదయ 10 గం॥ల నుండి సాయంత్రం 5గం॥ వరకు బస్ పాస్ మేళా కార్యక్రమం తల్లాడలోని వెలుగు ఆఫీస్‌లో నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ జవ్వాది వెంకటేశ్వరబాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు 40పైబ డి , అంధులకు100,చెవి,మూగ వారికి 100 మానసిక వికలాంగులకు 70లోపు కలి సి ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవలన్నారు.దరఖాస్తు సమయంలో ఆ ధార్‌కార్డు,సదరం సర్టిఫికెట్,రెసిడెన్సియల్,రెండు పాస్‌పోర్టు సైజు ఫొటో లు,కార్డు రూ.30లు సమర్పించాలని తెలిపారు.వికలాంగుల కొరకు ఏర్పాటు చేసిన బస్ పాస్‌మేళా అవకాశమును సద్వినియోగపరుచుకోవాలని ఆయప తెలి పారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ

వేంసూరు జనవరి 2, మనం న్యూస్ : మండల పరిధిలోని జయలక్ష్మీపురం గ్రామంలో పేనుయేలు ప్రార్ధనా మందిరంలో మంగళవారం తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా కోశాధికారి ముల్లపాటి నిరీక్షణబావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మామునూరి బుజ్జిబాబు, సాయి మహేష్, బొల్లెపోగు పెద్ద శ్రీను, తిరుపతిరావు, చిన్న శ్రీను, చిన్న కృష్ణ, గుండాల వీరయ్య, రావూరి వెంకటేశ్వర్‌రావు, మల్లాది శ్రీను, జొన్నలగడ్డ శ్రీకాంత్ కారుమంచి కిషోర్, రావూరి నవీన్, పుట్టా విశ్వనాధం, బుచ్చి బాబు, నకిరకంటి వెంకటరమణ, జ్యోతి, మరియమ్మ, రాధమ్మ, సుశీలమ్మ, రాధ, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

టిఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

టిఎస్ యుటిఎఫ్ వేంసూరు మండల శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను, పాకెట్ బుక్, స్టిక్కర్లను మంగళవారం వేంసూరు సిపిఎస్‌లో ఎంఇఒ చిల్లంచర్ల వెంకటేశ్వర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్షులు జిఎస్ఆర్ రమేష్, జిల్లా కార్యదర్శులు చెరుకు శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వరరావు, మండల బాధ్యులు భౌరోజు ఈశ్వరచారీ, జి.చంద్రశేఖర్, వి.నాగేంద్రరావు, జి.భాస్కర్, యాకూబ్ ఆలీ, సుజాత, నాగలక్ష్మీ, గోపాలస్వామి, కృష్ణారావు, పుల్లారావు, సత్యానారాయణరెడ్డి, రామశేషు తదితరులు పాల్గొన్నారు.

ముద్దునూరు పంచాయితీ
నిధులపై న్యాయ విచారణ జరపాలి

తల్లాడ జనవరి 02 మనం న్యూస్: తల్లాడ మండలంలోని ముద్దునూరు గ్రామపంచాయితీ ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వ అధికారులు తక్షణమే న్యాయ విచారణ జరిపించాలని గ్రామ అంబేద్కర్ యువజన సంఘ నాయకులు కొరకొప్పు రామారావు డిమాండ్ చేసారు.ఈ సందర్బంగా ఆమన మాట్లాడుతూ గత పంచాయితీ ఎన్నికలు జరిగి 4 1/2 సంవత్సరాలు గడుస్తున్న గ్రామంలోని రాజకీయ కక్షల వల్ల గ్రామ అభివృద్ధి జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.ప్రజలకు తెలియకుండా గ్రామ తీర్మానాలు చేసి గ్రామ పంచాయితీ నిధులను దుర్వినియోగం చేసారన్నారు.ముద్దునూరు గ్రామ పంచాయితీలో మోసపూరిత రాజకీయాల వల్ల గ్రామం అభివృద్ధి చెందడం లేదన్నారు.ఇట్టి నిధులు దుర్వినియోగంపై చర్యలు తీసుకోని నాయ విచారణ జరిపించాలన్నారు.ఇట్టి విషయంపై త్వరలో కోర్టుకు వెళ్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘనాయకులు జయపతిరావు,మల్లారావు,రాధ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మోట్బాంజనేయస్వామి
ఆలయంలో అన్నదాన కార్యక్రమం

సత్తుపల్లి జనవరి 02 మనం న్యూస్;నూతన సంవత్సరం మొదటి మంగళవారం సత్తుపల్లి పట్టణం వేంసూరు రోడ్డులో గల మోట్బాంజనేయ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మోట్బాంజనేయస్వామికి అభిషేకాలు, ఆకు పూజ,అన్నాభిషేకం ఆలయ అర్చకులు భక్తులు ఘనంగా నిర్వహించినారు అనంతరం స్వామి వారికి అన్నాభిషేకం నిర్వహించిన అన్నాని భక్తులకు మహా ప్రసాదలా అన్నదానం నిర్వహించినారు ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని జయప్రదం చేసారు ఈ కార్యక్రమంలో బెస్ట్ న్యూస్ రిపోర్టర్ ఉమామహేశ్వరావు,అల్లాడి రాము,మల్లూరు అంకమ్మరాజు,దేశిరెడ్డి కేశవరెడ్డి,చీపు సురేష్,కాల్వెని కాంతారావు, భయ్యా రామారావు,పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ రాజకీయాలు టీమాస్‌తోనే సాధ్యం

- మండల వర్క్‌షాప్‌లో జిల్లా చైర్‌పర్సన్ జ్యాలిత



మాట్లాడుతున్న టి.మాస్ జిల్లా ఛైర్మన్ జ్యలిత

కామేపల్లి జనవరి02,మనం న్యూస్ : ప్రత్యుమ్నయ రాజకీయా విధానాలు టీమాస్‌తోనే సాధ్యమని,ప్రజా సమస్యల పరిష్కారానికి జనవరి నెలంతా ప్రజా క్షేత్రంలో జనంతోనే ఉండాలని టీమాస్ జిల్లా చైర్‌పర్సన్ జ్వాలిత,జిల్లా కన్వీనర్ ఎర్రా శ్రీకాంత్,జిల్లా స్టీలింగ్ కమిటి సభ్యులు ముక్తి భాస్కర్‌రావు,నందిపాటి మనోహర్‌రావు,జనార్ధన్‌చారీ,దుగ్గి కృష్ణ పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రమైన కామేపల్లిలో నిర్వహించిన టీమాస్ మండల వర్క్ షాప్‌లో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎన్నో ఆశాలతో ఆకాంక్షలతో అనేక మంది అమరుల ప్రాణాల త్యాగాలతో ఏర్పాడిందందని,అలాంటి తెలంగాణలో ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వే ప్రకారం ఎస్‌టి,ఎస్సీ,బిసి,ఎంబిసి,మైనార్టీ,అగ్ర కులాల పేదలు 93శాతం ఉన్నారని,కానీ మెజార్టీ ప్రజానీకానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాత్రం నేరవేర్చడంలేదని అన్నారు.తెలంగాణలో 91శాతం,2శాతం మంది అగ్ర కులాల పేద ప్రజలు అభివృద్ధి చెందేలా సమాజిక నిర్మాణం జరగ లేదన్నారు.సామాజిక తెలంగాణ నిర్మాణం జరగకుండా బంగారు తెలంగాణ సాధ్యం కాదన్నారు.రాష్ట్రంలో టీమాస్ ఏర్పాడక ముందు కెసిఆర్ అణగారిన వర్గాలను పట్టించుకోలేదని,వారి సంక్షేమాన్ని వదిలేసి కమీషన్లు వచ్చే పథకాలకు ప్రాధాన్యత ఇచ్చాడని టీమాస్ సామాజిక ఏజెండా ఎత్తుకున్న తరువాతనే కెసిఆర్ అన్ని కులాల సంక్షేమం గురించి మాట్లాడుతున్నాడని విమర్శించారు. పలు డిమాండ్స్ సాధనకై కలిసోచ్చే సామాజిక శక్తులతో,ప్రజా సంఘాలతో టిఆర్ఎస్,బిజెపి,కాంగ్రెసేతల పార్టీలతో తెలంగాణలో ఒక ప్రత్యామ్నయ ఫ్రంట్‌ను టీమాస్ ఏర్పాటు చేస్తుందని అందుకే జనవరి నెలంతా ప్రజా క్షేత్రంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పెద్దఎత్తున ఉద్యమాలకు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు.అర్హులైన వారందరికి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని,రేషన్ షాపుల్లో 24రకాల సరుకులు అందించాలని,పేదలకు ఉచిత విద్య,వైద్యం సౌకర్యం కల్పించాలని,ప్రతి గ్రామంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని,ఎస్సీ,ఎస్‌టీ,దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని,నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.5వేలు అందించి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక,ప్రజా సంఘాల మండల నేతలు ఎస్‌కె హుస్సేన్,సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ మంగ్యా జీనాయక్,లావుడ్యా రమా,ఏర్పుల శాంతయ్య,లాకవత్ హరి,చీమల నాగేశ్వరావు,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు భూక్యా శ్రీను,సామినేని వీరయ్య,బాబు,పగిళ్లపల్లి రామకృష్ణ,దేవెండ్ల యాదగిరి,భావుసింగ్,దమ్మాలపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పశువులకు మెరుగైన వైద్యసేవలు

- **గొల్ల,కురమలకు 16,324 యూనిట్ల పంపిణీ**
- **పశుసంవర్థక శాఖలో త్వరలోనే ఖాళీలు భర్తీ**
- **జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి.నర్సింహులు**



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి నర్సింహులు

కామేపల్లి జనవరి02,మనం న్యూస్ : జిల్లాలో పశువులకు మెరుగైన వైద్యసేవలు అందించి ఆదుకోవడమే లక్ష్యమని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి.నర్సింహులు అన్నారు. మంగళవారం కామేపల్లి పశువైద్య శాలను ఆయన సందర్శించారు.రికార్డులను,రిజిస్ట్రర్లను పరిశీలించా రు.సిబ్బంది పనితీరును కామేపల్లి పశువైద్యాధికారి నాగభూషణంను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాల్లో 140పశువైద్యాశాలలు ఉన్నాయని,వీటిలో 11పశువైద్యాశాలలో వైద్యాధికారులు లేరని,వీటిని త్వరలోనే భర్తీ చేస్తామని వెల్లడించారు.అదే విధంగా ఖాళీగా ఉన్న 40వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యాదవ,గొల్ల,కురమలకు జీవనోపాధి నిమిత్తం ఖమ్మం జిల్లాలో 16,324 యూనిట్లను మంజూరు చేసిందని,వీటిలో 4,200 యూనిట్లను లబ్ధిదారులకు అందించామని తెలిపారు.మిగతా యూనిట్లను ఈ మార్చి నెలలో అందించనున్నట్లు వెల్లడించారు.ఈ నెల 1నుండి 13వరకు పశువులు,గొర్రెలు,మేకలకు వచ్చే గొంతువాపు,జబ్బవాపు,గాలి కుంటు, చీడపారుడు,పొదుగు వాపు,పాము కాటు వంటి వ్యాధులకు నివారణ కొరకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు.ప్రత్యేకంగా 13రోజుల పాటు గాలికుంటు వ్యాధుల నివారణకు జిల్లాలోని అన్ని గ్రామాలలో టీకాల కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ప్రసుత్తం అన్ని పశువైద్యాశాలలో నూరుశాతం మందులు ఉన్నాయని,వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లాలో పక్క భవనాలు 10వైద్యాశాలకు లేవని,వీటిని కూడా త్వరలోనే నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల పశువైద్యాధికారి రాకేష్‌కుమార్,సిబ్బంది వి.సురేష్,కార్తీక్,గోపాల మిత్రలు ధర్మ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



బోనకల్ : రాష్ట్రంలో రైతుల కోసం 24 గంటల పాడు ఉచితంగా కరెంట్ ఇస్తామని ప్రకటించిన సందర్భంగా బోనకల్ మండల టీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు 24 గంటల పాటు ఉచితంగా నాణ్యమైన, విద్యుత్‌ను అందించడం మూడున్నరేళ్ల కాలంలో రాష్ట్రం కోసం కేసీఆర్ కష్టానికి నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు కాకాని శ్రీనివాసరావు, టీఆర్ఎస్ నాయకులు వెగిగండ్ల మురళీ, నర్సింహరావు, పకీరయ్య, వీరయ్య, డేవిడ్, మురళీ, సత్యానారాయన తదితరులు పాల్గొన్నారు.

ఏనుగుంట బ్రిడ్జికి మరమ్మతులు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జబ్బార్

ఖమ్మం జనవరి 2, మనం న్యూస్ : నగరంలోని ముస్తాఫానగర్ నుండి శ్రీనివాసనగర్‌కు వెళ్లేందుకు అనువుగా ఉన్న ఏనుగుంట బ్రిడ్జికి స్వల్ప మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని టి.మాస్ జిల్లా బాధ్యులు జబ్బార్ కోరారు. మంగళవారం నగరంలోని ముస్తాఫా నగర్ వద్ద బ్రిటీష్ కాలంలో నిర్మించిన ఏనుగుండ బ్రిడ్జిని టి.మాస్ నాయకులు పరిశీలించారు. వెంటనే ఈ బ్రిడ్జి మరమ్మతులకు నిధులు కేటాయించాలన్నారు. ఈ బ్రిడ్జి వినియోగంలోకి తెస్తే ముస్తాఫానగర్, శ్రీనివాసనగర్, 14 వ డివిజన్, 37 డివిజన ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టి.మాస్ టూటౌన్ కన్వీనర్ దాసరి నాగేశ్వర్‌రావు, నాయకులు భాగం అజిత, మెహరున్నీసాబేగం, సరస్వతి, పుట్టా రవి, నాగరాజు, వెంకటలక్ష్మ, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- ప్రభుత్వ పాఠశాలలను గురుకుల పాఠశాలలుగా మార్చాలి
- కామేపల్లిలో టిటిఎఫ్ క్యాలెండర్లు,డైరీల ఆవిష్కరణ
- టిపి టిఎఫ్ మండల అధ్యక్షులు కె.కుమార్‌స్వామి



క్యాలెండర్,డైరీలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కామేపల్లి జనవరి02,మనం న్యూస్ : సీపిఎస్ విధానాన్ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని,అన్ని ప్రభుత్వ పాఠశాలలను గురుకుల పాఠశాలలుగా మార్చాలని టిపి టిఎఫ్ కామేపల్లి మండల అధ్యక్ష,కార్యదర్శులు కె.కు మార్‌స్వామి,వి.శ్యామ్‌సుందర్‌లు తెలిపారు.మంగళవారం కామేపల్లిలో మండల విద్యా శాఖ కార్యాలయం వద్ద 2018సంవత్సర టిపి టిఎఫ్ క్యాలెం డర్లను,డైరీలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రమోషన్లు,బదిలీలు చేపట్టాలని,ఉద్యోగులు,ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్న కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు.పాత పెన్షన్ విధానం అమలుకై రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు,కార్మిక సంఘాలు నూతన పెన్షన్ విధానాన్ని వ్యతిరేఖిస్తున్నాయని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,రెండు సంవత్సరాల నుండి ఎన్నో ఉద్యమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.పెన్షన్ విధానంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు సరైనవి కాదని ఆరోపించారు. కాంట్రిబ్యూటర్ పెన్షన్ వలన ఉద్యోగులతో పాటు కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు నష్ట పోతున్నాయని,ఉద్యోగులకు చెల్లించే జీతాలే కాకుండా జీతంలో 10శాతం అదనంగా ప్రభుత్వ కాంట్రాబ్యూషన్ కింద సిపిఎఫ్ పండ్‌కు జమచేస్తున్నారని అన్నారు. ప్రపంచీకరణ విధానాల వెలుగుల్లో ఆర్థిక సంస్కరణ ద్వారా ఉద్యోగుల పెన్షనరీ,ప్రయోజనాల పై దాడి చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధనాల పై పోరాటం చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలను గురుకులకు మార్చి ప్రభుత్వ విద్యారంగాన్ని పట్టిష్టం చేయాలని,ఏకీకృత సర్వీస్ రూల్స్ రద్దు చేసి బదిలీలు,పదోన్నతులు వెంటనే చేపట్టాలని,బాషా పండితులు,పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తు పదోన్నతులు కల్పించాలని,స్పెషల్ టీచర్‌లకు నోషనల్ ఇక్రీమెంట్‌లు మంజేరు చేస్తూ విడుదల చేయాలని,ఉపాధ్యాయుల,పాఠశాలల సమస్యలు వెంటనే పరిష్కారించి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు వి.రవికుమా ర్,బి.వెంకటేశ్వర్లు ,బి.కోటేశ్వరావు, ప్రమీలా,వై.నాగేశ్వరావు,సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాములోరికి గోటితో తలంబ్రాలు వలిచి



గోటితో తలంబ్రాలు వలుస్తున్న మహిళా భక్తులు

దమ్మపేట జనవరి 2, మనం న్యూస్ : హిందువులు ఎంతో భక్తి శ్రద్దలతో పూజించే ఏకపత్ని వ్రతుడు, కలియుగ రాముడు శ్రీరాముని కళ్యాణ మెత్సవానికి గోటితో తలంబ్రాలు వలిచి తీసుకు వెళ్ళేందుకు దమ్మపేట లో కొందరు భక్తులు శ్రీకారం చుట్టారు. ప్రతి సంవత్సరం అత్యంత కన్నుల పండువగా జరుపుకునే శ్రీరామ కళ్యాణ మెత్సవంలో దేశ దేశాలనుండి భద్రాచలం రాముల వారి దర్శనార్థం యాత్రలు చేస్తారు. ముత్యాల తలంబ్రాలతో పాటుగా భక్తులు స్వయంగా వలిచిన గోటి తలంబ్రాలను ఈ కళ్యాణ మెత్సవంలో ఉపయోగిస్తారు. అటువంటి సద్భాగ్యాన్ని దమ్మపేట కు చెందిన కొందరు మహిళా భక్తులు తమ స్వంతం చేసుకున్నారు. గత సంవత్సరం షుమారుగా లక్షా యాభై వేల గోటి తలంబ్రాలను కేవలం 30 రోజులలో తయారు చేసి ఎరామ నవమికి అందించారు. అదే స్పూర్తితో మరలా ఈ సంవత్సరం ఐదు లక్షల గోటి తలంబ్రాలను చేతితో వలవాలని కృతనిశ్చయంతో ఉన్నట్లు భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు రెండు గంటల పాటు భక్తి శ్రద్దలతో పూజలు చేసి, శ్రీరామ నామం జపించుకుంటూ గోటి తలంబ్రాలు వలుస్తుంటారు. ఇలా చేయడం వలన మోక్ష మార్గం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ నూతన సంవత్సరం లో ప్రధమ రోజున భక్తితో ఈ కార్యక్రమం చేపట్టారు. గోటి తలంబ్రాలను మురహరి నాగరాజు సాంస్కృతిక కళాకారుడు అధ్యయనంలో చక్కగా శ్రీరామ నామ సంకీర్తనతో భక్తులు చేపట్టారు. తలంబ్రాలు వలిచిన వారిలో మురహరి సత్యవతి, గంగ, సరస్వతి, పగడాల రమాదేవి, పానకాల విజయలక్ష్మి, చక్రపు కనకదుర్గ, అత్తులూరి కుమారి, గుత్తి ఉష తదితరులున్నారు.

సీపీగా ప్రమోషన్ పొందిన ఎస్సైకి సన్మానం

సత్తుపల్లి జనవరి 02 మనం న్యూస్;సత్తుపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో యస్ఐగా విధులు నిర్వహిస్తున్న వసంత్ కుమార్‌కు సిఐ ప్రమోషన్ రావటంతో ఆయనను సత్తుపల్లి పట్టణ ద్విచక్ర వాహన మెకానిక్ యూనియన్ గౌరవ అద్యక్షులు హకీం,యూనియన్ అద్యక్షులు క్రిష్ణారెడ్డి ఆద్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం యస్ఐ వసంత్‌కుమార్‌కు సీనియర్ మెకానిక్‌లు భాస్కర్‌రావు,ప్రసాద్ మేస్త్రిలు స్విట్ తిని పించి అభినందనలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో మెకానిక్‌లు బాజీ,షంషేర్, అక్బర్, గౌస్, అజార్, మురళి ,శ్రీకాంత్, రవికుమార్,సత్యం,వీరాస్వామి,వాహీద్,సుబాని,పార్థూ,చారి,సందీప్,అబ్దులా,ముజ్జు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ విద్య వలన దేశంలో ఏమైనా అభివృద్ధి జరిగిందా?

ఖమ్మం బ్యూరో, మనం న్యూస్ ః గత రెండు దశాబ్దాల్లో భారత దేశంలో వ్యవసాయ విద్య పరిమాణాత్మక స్థానం సాధించిన విషయం వాస్తవమేనా? దాని వాలన ఏమైనా అభివృద్ధి ఒణగూరిందా? అని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్లమెంటులో లిఖితపూర్వక ప్రశ్నను అడిగారు. 75 విశ్వవిద్యాలయాలకు గానూ 58కు మాత్రమే భారత దేశ వ్యవసాయ పరిశోధన, గుర్తింపు కలిగిఉన్న నేపథ్యంలో వాటి వివరాలు తెలపాలని కోరారు. అద్యాపక బృందం పరిమిత సంఖ్యలో ఉండటం, ఆధునిక సదుపాయాల లోపం, రిఫ్రెషర్స్ కోర్సులు చేపట్టకపోవడం తదితర కారణాల వలన జరుగుతున్న పరిణామాలు, దానిపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించాలని అడిగారు. అందుకు ఫార్మర్స్ వెల్ఫేర్‌శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ సమాధానమిస్తూ 1999లో 35 వ్యవసాయ విశ్వవిద్యాలయాలుండగా, 2017నాటికి దాని సంఖ్య 75కు పెరిగిందన్నారు. మొదట్లో అవసరమైన ఫ్యాకల్టీ, మెనూ క్యాంపస్‌లో నెలకొల్పినప్పటికీ ప్రాంతీయ డిమాండ్‌ను బట్టి బహుళ ప్రోగ్రాంలను విస్తరించినట్లు తెలిపారు. అందులో భాగంగానే విశ్వవి ద్యాలయాలు, కళాశాలలు విస్తరించినట్లు పేర్కొన్నారు. జాతీయ వ్యవసాయ అక్రిడేషన్ బోర్డ్, ఐకార్ యొక్క నిర్ధిష్టమైన నిబంధనలను అనుసరించి 60 విశ్వవిద్యాలయాల్లో 3 ఫ్యాకల్టీ అధ్యాపకులు జాతీయ వ్యవసాయ ఎడ్యుకేషన్ అక్రిడేషన్ బోర్డు ద్వారా గుర్తింపు సాధించిందన్నారు. సుమారు 5వేల ఫ్యాకల్టీస్ జాతీయ వ్యవసాయ అక్రిడేషన్ బోర్డు ద్వారా రిఫ్రెష్‌కోర్సులను ప్రతి ఏడాది అమలు చేస్తున్నామని, 2016లో కోర్సు వివరాలను అండర్ గ్రాడ్యుయేట్స్ కోర్సులకు అనుసంధానించేం దుకు పరిశీలనలు జరుగుతున్నాయన్నారు. దేశంలో వ్యవసాయ ఉన్నత విద్యను బలోపేతం చేసేందుకు అవసరమైన సామాగ్రి(తాజా ముద్రన పుస్తకాలు, ఈబుక్స్, సీఈఆర్ఏ పరిధిలోని పత్రికలు)ను అందిస్తున్నామని, దాంతో పాటు సాధారణ అవసరాలకు నిధులు, తాజా పరికరాలతో అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో ఎదుగుదల, నాణ్యత, ఔనత్యాన్ని మెరుగుపరిచేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేసిన టీఆర్ఎస్ శ్రేణులు



వైరా జనవరి 02 మనం న్యూస్ : వైరా పట్టణానికి చెందిన వజినేపల్లి లక్ష్మి సాత్విక తన వైద్య ఖర్చుల కోరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి యంపి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసు మేరకు రూ 50 వేల చెక్కును టిఆర్ఎస్ జిల్లా బోర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్ మంగళవారం బాధిత బంధువులకు అందించటం జరిగింది. ఈ కార్య క్రమంలో ముళ్ళపాటి సీతారాములు, నాయకులు కోప్పూరావూరి వెంకట కృష్ణ, మిట్టపల్లి నాగి, ధార్న రాజశేఖర్, పోలూరి సైదులు, పర్సా రవి, షేక్ రహీమ్. రేచర్ల సత్యం, మోదుగు లక్ష్మయ్య, మచ్చ రామారావు, జాలాది రామకృష్ణ, తుమ్మల చిన్ని, వెంకట కోటారెడ్డి,తాళ్ళూరి కోండయ్య, మర్సకట్ల రవి, నాళ్ళ రమేష్, అంబడిపూడి మురళి ,వుయ్యూరి వాసు, కోటయ్య రఘు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

10వ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

– సన్నాహక సమావేశంలో జిల్లా అధ్యక్షుడు యమ్.మురళిధర్ రెడ్డి

ఖమ్మం జనవరి 02, మనం న్యూస్ : తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా సన్నహక సమావేశం మంగళవారం స్ధానిక రోడ్లు భవనాల శాఖ విశ్రాంతి భవన్‌లో జరిగింది. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు యం.మురళిదర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదిన హైద్రబాద్‌లోని లలిత కళాపరిషత్ ప్రాంగంణలో తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం 10 వార్షికోత్సవం జరుగునుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి,తెలంగాణ ప్రవైట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సామా వెంకట రెడ్డి పాల్గోనున్నరని తెలిపారు. కావున జిల్లాలోని అన్ని వర్గాల ప్రైవేటు లెక్చరర్లు,ఉపాద్యాయులు,ఉద్యోగులు, సంఘటిత,ఆసంఘటిత కార్మికులు పాల్గోనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రైవేటు లెక్చరర్స్ పోరం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాస్ పాల్గోని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర సాదించడంలో ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని వారి త్యాగం ప్రైవేటు ఉద్యోగుల ద్వారనే రాష్ట్రం సాదించుకున్నామని తెలిపారు. స్వరాష్ట్ర సాదించుకొని 4 సంవత్సరాలు అవుతున్న ప్రైవేటు రంగాల్లో పని చేస్తున్న వారి సమస్యల మాత్రం నేరవేరలేదని వాపోయారు. తమ పోరం ద్వార 17సంవత్సరాలుగా ప్రదాన సమస్యలైనా ఇయస్ఐ,పిఎఫ్, ఆరోగ్యభద్రత పనిగంటలు కనీస వేతనాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నూతన సంవత్సర వేడుకలను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రవేట్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మారెపల్లి వెంకట్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పోతురాజు రమాదేవి ప్రైవేటు లెక్చరర్ల ఫోరం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మాదవరెడ్డి, కార్యదర్శి రాజేందర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు కత్తినె ప్రు, తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా కోఆర్డీనేటర్లు, నాయకులు పాల్గోన్నారు.



మాట్లాడుతున్న ఎం.మురళీధర్‌రెడ్డి

ప్రజా సమస్యలపై టీమాస్ అధ్యయన యాత్ర



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా జనవరి 02 మనం న్యూస్ :

తెలంగాణ ప్రజా, సామాజీక సం ఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జనవరి 2 తేది నుండి 10తేది వరకు వైరా మండలంలోని అన్ని గ్రామల్లో ప్రజా సమస్యలపై అధ్యాయన యాత్ర జరుగుతుందని ప్రజలు విరివిగా పాల్గొని, జయప్రదం చేయాలని టి మాస్ జిల్లా నాయకులు బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం వైరా ఇందిరమ్మ కాలనీలో జరిగిన సమస్యల అధ్యయన యాత్రను ఆయన ప్రారంభించి ప్రసంగించారు.పేదల నివాస ముండే ప్రాంతాలకు కనీసం కరెంట్, మంచినీటి సౌకర్యాలు కల్పించటంలేదని నివాస ప్రాంతాల్లో ఉన్నా వీదుల్లో పిడికెడు మట్టి కూడా పోయకుండా బంగారు తెలంగాణ అంటు ప్రజలను మభ్య పెట్టటం జరుగుతుందని అన్నారు.సామాజీక న్యాయం లేకుండా బంగారు తెలంగాణ సాధ్యం కాదని అన్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం నాలుగు ఎండ్ల నుం డి లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టి మాస్ మండల కన్వీనర్ బోడపట్ల రవీందర్ మాట్లాడుతూ ఖాళీ ఉద్యోగాలను భర్తి చేయాలని ప్రభుత్వం విద్యా వైద్యం మెరుగు పర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి బొంతు సమత, టి మాస్ మండల నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బోడేపూడి వీరభద్రం, కురుగుంట్ల శ్రీనివాసరావు, మల్లెంపాటి ప్రసాద్, గుడిమెట్ల రజిత, మోహన్‌రావు, మాదినేని రజని, తోట కృష్ణవేణి, వసంత, జుజ్జూనూరి వైకుంఠం, కె నాగేశ్వరరావు, రమేష్ వెంకటేశ్వర్లు, కె శాంతి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరించిన డియమ్‌హెచ్‌వో



డైరీని ఆవిష్కరిస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ

ఖమ్మం జనవరి 2, మనం న్యూస్; ప్రజారోగ్యా,వైద్యాఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2018 సంవత్సర నూతన డైరీని జిల్లా వైద్యాఆరోగ్య శాఖా అధికారి మంగళవారం అవిష్కరించారు. డైరీలో ముఖ్యమైనా వ్యాదులు వాటి నివారణ గురించి,ఉద్యోగుల జీతాలు,కరువుబాత్యలు, ఇడిడి చార్జీల గురించి దీనిలో పొందుపర్చారు. ఉద్యోగస్తులో ఉత్తేజాన్ని నింపేందుకు దేశభక్తి గీతాలు, రాజ్యాంగ అంశాలు, తెలంగాణ ఉద్యమ గీతాలను యునియన్ నాయకులు ముద్రించారు. ఈ సందర్భంగా డియంహెచ్‌వో మాట్లాడుతూ ఉద్యోగస్థుల ఐక్యతను పెంపొందించేలా సిఆర్యం రూల్స్‌ను ఏవిధంగా పాటించాలో దినిలో నిక్షిప్తం చేయడం చాల శుభపరినామం అన్నారు. అనంతరం ఉద్యోగ సంఘ నాయకులు అవిష్కరించిన డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తొకల నారయణ,డాక్టర్ రాజేష్,డాక్టర్ రత్నం,కన్జుమర్ ఫోరం నాయకులు కళాధర్ రెడ్డి, యూనియన్ కార్యదర్శి కె.వి రాములు, రచ్చరామరావు లు పాల్గోన్నారు.

ఆదివాసీ బహిరంగ సభకు తరలిరండి

– జై ఆదివాసీ యువశక్తి పిలుపు



సమావేశంలో మాట్లాడుతన్న ఆదివాసీ నాయకులు

చంద్రుగుండ జనవరి 2, మనం న్యూస్ : జూలూరుపాడులో ఈ నెల 21 వతేదీన నిర్వహించ తలపెట్టిన ఆదివాసీ ల బహిరంగ సభకు వేలాదిగా ఆదివాసీలు తరలిరావాలని ఆదివాసీ మండల కన్వీనర్ బొర్రా సురేష్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆయన మండలంలో మంగళవారం స్ధానిక ఆదివాసీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 7 వ తేదీన జరగవలసిన బహిరంగ సభను అనివార్యకారణాల వలన 21 కి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. జై ఆదివాసీ యువశక్తి రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్ధాయి లోని ఆదివాసీ మేధావులు, ప్రొఫెసర్లు , జాతీయ నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఆదివాసీలకు రాజ్యాంగ హుక్కులు కల్పించాలని, వలస వచ్చినలం బాడీలనుండి రక్షణ పొందడం గురించి, ఆదివాసీల సంస్క్రతి సంప్రదాయాలని కాపాడుకోవాలని మొదలైన అంశాలపై చర్చించుకో వడానికే ఈ బహిరంగసభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాము, వెంకట్, భూషణం,రాములు, నాగరాజు, తదితరులున్నారు.

దినఫలం (జనవరి 3)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఇష్టమైన ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నవారు ఆ ప్రయత్నంలో సఫలం కావచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదిరే సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

స్థాన చలనం సూచనలున్నాయి. ఉద్యోగంలో పని ఒత్తిడి పెరుగుతుంది. చేపట్టిన ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది. వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయి కానీ, ఇంట్లో మనశ్శాంతి తక్కువవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఆదాయ పరిస్థితులు క్రమంగా మెరుగుపడతాయి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఆరోగ్యం విషయంలోనే జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం లేని ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఉద్యోగంలో పై అధికారుల మెప్పు పొందుతారు. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. పెళ్లికి, ప్రేమ వ్యవహారాలకు ఇది సమయం కాదు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

అధికారులు మీ శక్తి సామర్థ్యాలను గుర్తిస్తారు. ఫలితంగా అదనపు బాధ్యతలు మీద పడతాయి. కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతారు. ఇల్లు కొనేందుకు ప్లాన్ వేస్తారు. బదిలీ సూచనలున్నాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. అటు ఉద్యోగంలోనూ, ఇటు ఇంట్లోనూ చికాకులు ఎదురవుతాయి. దూర ప్రయాణ సూచనలున్నాయి. పెళ్లికి ఇది సమయం.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం బాగానే ఉంటుంది. అయినా అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల మీద ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఉద్యోగం మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. తిప్పట ఎక్కువగా ఉంటుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

చేయాల్సిన పనులన్నీ సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ గానీ, ఇంక్రిమెంట్‌గానీ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు.


మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

శుభ కార్యాలు తలపెడతారు. వ్యాపార రంగంలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. దూర ప్రయాణాలు సంభవం. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయాలి.

జివో 58ని వెంటనే రద్దుచేయాలి

- అడ్తివ్యాపారులను ఆదుకోవాలి : ఛాంబర్ అధ్యక్షులు

ఖమ్మం జనవరి 02, మనం న్యూస్; ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో ఎంతో కాలంగా వ్యాపారం నిర్వహిస్తున్న అడ్తివ్యాపారులను ఆదుకోవాలని జివో నెంబర్ 58ని రద్దుచేయాలని ఛాంబర్ అధ్యక్షులు కొప్పునరేష్ కుమార్ అన్నారు. మంగళవారం ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా వ్యాపారం నిర్వహిస్తున్న అడ్తిదారులు ఏరోజు రైతుకు అన్యాయం చేయలేదన్నారు. అంతేకాక వారు నష్టపోయి రైతును కాపాడారే తప్ప వారు ఎప్పుడు మోసం చేయలేదన్నారు. జివో నెంబర్ 58 వల్ల మధ్యతరగతి వ్యాపారులు నష్టపోతారని పెర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుకు న్యాయం చేయాలనే అలోచన ప్రభుత్వానికి ఉంటే వెంటనే దీన్ని ఉపసంహరించుకోవాలన్నారు. దీంతో రూ.10లక్షలు డిపాజిట్,రూ.25 లక్షలు గ్యారెంటీని ఇవ్వాలంటే వ్యాపారులు నష్టపోతారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మార్కెట్లలో ఒక ఖమ్మంలోనే ఇప్పటివరకు అడ్తివ్యాపారుల వల్ల ఎలాంటి నష్టపొందలేదని ఖరీదు దారుల వల్ల కమీషన్ దారులే నష్టపోయారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జివో నెంబర్ 58 పై సరైనా నిర్ణయం తీసుకొని రద్దు చేయాలని కోరారు. ఈవిషయంపై జిల్లా మంత్రి, ఎంపి,ఎమ్మెల్యే ల దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. అడ్తివ్యాపారులకు నష్టం చేకూరే రద్దు చేకుంటే వ్యాపారులు నిరసనలు వ్యక్తం చేస్తామని దీన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్ళేలా వివిధ రూపాల్లో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వానికి ఎన్నటికి వ్యతిరేకులం కాదని రైతులకు న్యాయం చేయడం కోసమే తాము ఈ నిర్ణయాన్ని తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, సహయ కార్యదర్శి పత్తిపాక రమేష్,ఉపాధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్, దిగుమతి శాఖ అధ్యక్ష,కార్యదర్శులు వీరెల్లి యుగేందర్, మాటేటి రామరావు, ఛాంబర్ గౌరవ అధ్యక్షులు నున్నా కొదండరాములు, దిగుమతి శాఖ సభ్యులు రామరావు,పాగడాల మోహన్‌రావు, సందీప్, వడ్డె నర్సింహరావు, ఉప్పలరావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఛాంబర్ నాయకులు

యుటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ



యుటిఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మధిర, జనవరి 2, మనం న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని టిఎస్ యుటిఎఫ్ మధిర మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు ఆ సంఘ క్యాలెండర్లు, డైరీలు ఎంపిడివో పి. ఆల్బర్ట్, ఎన్టివో ప్రసన్నకుమార్, ఎంఇవో వై. ప్రభాకర్, ఎస్‌బిఐ మేనేజర్ రాజశేఖర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి. ఆంజనేయులు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు దిక్సూచిలా ఉపయోగపడుతుందన్నారు. 2018లో సర్వీస్ రూల్స్ సంక్షోభానికి తెరదించి సర్వీస్ రూల్స్ ప్రకటించి పదన్నతులు బదిలీలు చేపట్టాలని మెరుగైన 11వ పిఆర్‌సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు నష్టదాయకమైన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పి. నాగేశ్వరరావు, ఎ. వినోదరావు, షేక్ నాగూర్‌వలీ, రావిరాల లక్ష్మణరావు, టి. వెంకటేశ్వర్లు, ఈ. వీరయ్య, యం. ఆశీర్వాదం, షేక్ ఇబ్రహీం, డి. భీమశంకర్,ఆవు, డి. భాస్కర్‌రావు, డి. రమేష్, ఎ. అనూరాధ, సిహెచ్. రోజా, ఎస్. విజయలక్ష్మి, సాధు సమాధానం, బి. శ్రీరామమూర్తి, జె. సురేష్, కె. ఆదాం, కె. కృష్ణారావు, అర్జున్, అక్బర్, వి. సైదులు, డివి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాపర్ టీతో బహుళ ప్రయోజనాలు

- డాక్టర్ చందన



కారేపల్లి జనవరి 2, మనం న్యూస్ : గర్భనిరోధ ప్రక్రియలో కాపర్ టీతో బహుళప్రయోజనాలున్నాయని కారేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నెల్లూరి చందన అన్నారు. మంగళవారం కారేపల్లి పిహెచ్‌సీలో కాపర్ టీపై ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన దంపతులు, కాన్పుకూకాన్పుకు మధ్య వ్యవధి కావల్సిన వారు గర్భనిరోధ ప్రక్రియ కాపర్ టీ అమర్చుకోవచ్చని తెలిపారు. మహిళలగర్భాశయంలో అమర్చుతారన్నారు. గర్భం దాల్చాలని అనుకున్నప్పుడు ఈ కాపర్ టీని తొలగించవచ్చన్నారు. గర్భనిరోధకానికి వాడే మాత్రలు కంటే కాపర్‌టీ ఎంతోశ్రేయస్కరమని, సులువైనదన్నారు. ఈఅవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మండలవైద్యాధికారి డాక్టర్ వై.హన్మంతరావు, సిహెచ్ఓ భద్రయ్య, పిహెచ్‌ఎన్ సుధారాణి, హెల్త్ సూపర్‌వైజర్లు జమున, సరస్వతి, వి.వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, యాడీసీ కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య నిర్వీర్యానికి కుట్ర

- పోరాటంద్వారా సమస్య సాధన : ఎస్ఎఫ్ఐ



కారేపల్లి జనవరి 2, మనం న్యూస్ : ప్రభుత్వ విద్య నిర్వీర్యానికి టీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జమ్మి అశోక్ విమర్శించారు. మంగళవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో ఎస్ఎఫ్ఐ మండల మహాసభ కళ్యాణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో అశోక్ మాట్లాడుతూ రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలను ఎత్తి వేసే ప్రక్రియను ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. ఏజన్సీల్లో నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు తమ పిల్లలను దగ్గర లోని బడికి పంపటానికి ప్రయత్నిస్తారని గ్రామాల్లో బడులను ఎత్తివేస్తే గ్రామీణ బాలబాలికలు చదువుకు దూరం అవుతారన్నారు. విద్య పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మధ్యాహ్న భోజనం అని ప్రకటించిన ప్రభుత్వం దానిని విద్యాసంవత్సరం పూర్తిఅయిన అమలు చేయలేదన్నారు. పోరాటాలతోనే విద్యరంగ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండలకార్యదర్శి భూక్యా మనోజ్‌కుమార్, కళ్యాణ్, గాంధీ, శ్రీనివాస్, భవాని, ప్రసన్న, పావని తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులు బ్యాంకు సేవలను వినుయోగించుకోవాలి: బ్యాంకు మేనేజర్ సతీష్

తల్లాడ జనవరి 02 మనం న్యూస్: తల్లాడ ఎపిజివిబి ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని తల్లాడ ఎపిజివిబి శాఖ బ్రాంచి మేనేజర్ సతీష్ అన్నారు. మంగళవారం మండల పరిధి లోని అన్నారుగూడెంలో ఖాతాదారులకు డ్వాక్రా మహిళలకు ,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి బ్యాంకు క్యాలెండర్లను అందచేసినారు. అనంతరం డ్వాక్రా మహిళలకు,ఖాతాదారులను ఉద్దేశించి మాట్లాడుతూ సేవింగ్స్ బ్యాంకు ఖాతాదారులకు బీమా నమోదు కార్యక్రమముతో 2 లక్షల బీమా పథకములు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ప్రమాద బీమా12రూ॥ వార్షిక ప్రీమీయం,ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన జీవిత భీమా పథకం 330రూ వార్షిక ప్రీమియం ఉంటుంది అని తెలిపినారు.డ్వాక్రా మహిళలు తీసుకున్న వారికి సమయానికి చెల్లించినట్లయితే 5లక్షల లోపు తీసుకున్న వారికి వడ్డీ వర్తింస్తుంది అని తెలిపినారు.మహిళలు అందుకు డ్వాక్రా అప్పును ఈఎమ్.ఐ ప్రకారం చెల్లించినట్లయితే వడ్డీ తక్కువ ఉంటుందని తెలిపినారు.అన్నారుగూడెం బ్యాంకుమిత్ర తాళ్లూరి వెంకటరమణ ఎపిజీవిబి చిన్న గ్రామశాఖలో ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని అప్పు,పొ దుపుఖా తాలు, ఎన్ ఈజిఎ స్,ఫించన్లు,సంభందించిన సేవలను వినియోగించుకోవాలని కోరినారు.రైతులు తీసుకున్న క్రాప్‌లో న్‌లు రెనువల్ చే యుంచు కోవాల ని అన్నారు.బ్యాంకు ఖాతా ద్వారా లోన్లు తీసుకున్న ఖాతాదారులు కూడా నెలవరిగా డబ్బు చెల్లిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిజివిబి ఫీల్డ్ ఆఫిసర్ మిద్దె క్రిష్ణయ్య,అకౌంటెంట్ వెంకట య్య, అటెం డర్ రాంబాబు,బ్యాంకు మిత్ర వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన పందెం రాయుళ్ళు

సత్తుపల్లి జనవరి 02 మనం న్యూస్;సోమవారం మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామ శివారులోని ఖాళి స్థలంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారు అనే సమాచారం డయల్ 100కు రాగా ఈ విషయాని సత్తుపల్లి పట్టణ సిఐ వెంకటనర్సయ్య తెలియజేయగా సిఐ హుటాహుటిన తన సిబ్బం దితో గ్రామంలోకి వెళ్ళగా కోడిపందెం నిర్వహించడానికి సిద్దంగా ఉన్న పర్సా రాము,జాస్తి భార్గవ్, ఏడుకొండలు, సున్నం చంటి, నాగేశ్వరావు,చింతల రాజారాం,జనపనేని వెంక టేశ్వర రావు, మొగిళ్ళి లక్ష్మ య్య,8 మందిని పట్టుకుని వారి వద్ద నుండి 6 కోడిపుం జులు 3 మోటా ర్‌సైకిళ్ళు,520 రూపాయల నగదు 4 సెల్‌ఫో న్స్,ఒక సైకిల్‌ను వారి వద్ద నుం డి స్వాదీన పర్చుకొని వారిపై జూ దం ,క్రుయాలిటి ఆఫ్ ఎనిమల్స్ యాక్ట్ సెక్షన్‌లలో కేసు నమోదు చేసి వారి ని అదుపులోకి తీసుకున్నామని అంతే కాకుండా ప్రజలు ఎవ్వ రైనా పోలీ స్ వారి అనుమతితో కోడిపందాలు నిర్వహిస్తున్నామని చెప్పి తే నమ్మ వద్దని పోలీస్ వారు ఎట్టి పరిస్థితులలో చట్ట విరుద్దమైన కోడి పందా లకు అనుమతి ఇవ్వరని సత్తుపల్లి సిఐ వెంకటనర్సయ్య తెలి యజే సారు

కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కమిటీలకు సన్నాహాలు



దమ్మపేట జనవరి 2, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నిక లలో అధికారం చేపట్టడానికి సర్వం సి ద్ధం చేస్తుందని, దానిలో భాగంగానే మ ండలంలో బూత్ స్థాయి కమిటీలను నియామకం చేయాలని అధిష్టానం నుండి ఆదేశాలు వచ్చినట్లు మండల యస్టీ సెల్ అధ్యక్షులు కొమరం ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మా టాడుతూ జాతీయ పార్టీ అధ్యక్షుడిగా రాహుల్ గాంధీ ఎన్నికైన తరువాత పార్టీ బలోపేతంగా ఎదిగిందని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో గెలు పు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే గ్రామ కమిటీలు, బూత్ స్థాయి కమిటీలను నియామకం చేయడానికి సర్వం ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. గిరిజన ఆదివాసీల గ్రామాలలో చైతన్య వం తం చేయడానికి యస్టీ సెల్ అధ్యక్షుడిగా నియమించడం పట్ల జిల్లా కాం గ్రెస్ నాయకులకు, అధిష్టాన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

తల్లాడ జనవరి 02 మనం న్యూస్:

మండలంలోని తల్లాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకల్లో ఎంపిపి సరికొండ లక్ష్మీపద్మావతి పాల్గొని కేక్‌ను కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రజా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి,ఈఓఆర్‌డి సుందర్‌రెడ్డి,ఎపిఓ కోటయ్య,ఎపియం శ్రీనివాసరావు,ఈఓ సత్యనా రాయణ, సూపరిండెంట్ విజయలక్ష్మీ,సీనియర్ అసిస్టెంట్ తుమ్మలపల్లి క్రిష్ణ,ఆదిత్య,కార్యదర్శులు నాగేశ్వరరావు,శ్రీనివాసరావు,కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితమే ఒక సామాజిక ఉద్యమం



ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు రేణుక

భద్రాద్రి కొత్తగూడెం, మనం బ్యూరో: భారతదేశ మొదటి సామాజిక విప్లవకారిణి, తొలి అధునిక కవయిత్రి, ప్రధమ ఉపాధ్యాయని సావిత్రిబాయి పూలే. ఈమె జీవితమే ఒక ఉద్యమంగా ఆమె చనిపోయే వరకు కొనసాగించింది. ఆనాటి సామాజిక నియమాలు,మత విశ్వాసాలు సాంప్రాదాయక విదానాలకు వ్యతిరేకంగా అజ్ఞానాన్ని బానిసత్వంగా గుర్తించి దాన్ని రూపు మాపేందుకు నిరంతరం పోరాటాన్ని నడిపిన మహిళ. తన సత్యదీక్షతో అసత్యవాదుల అందరిని అదిగమించిన మహిళే సావిత్రిబాయి పూలే. మహారాష్ట్రలోని సతార జిల్లాకు చెందిన నైగావ్‌లో ది.03.01.1831న సావిత్రిబాయి పూలే జన్మించింది. 1840లో జ్యోతిరావుతో వివాహం జరిగినది. ఈ దంపతులు మొదటిసారిగా సమగ్రమైన కుల వ్యతిరేక సిద్దాంతానికి రూపకల్పన చేసి ఆదిపత్య విలువలకు వ్యతిరేకంగా గొప్ప ప్రజా ఉద్యమాలను నిర్మించారు. స్త్రీలు, శూద్రులు, అతిశూద్రులు అందరినీ ఒక తాటి మీదకు తీసుకురావటమే ఈ ఉద్యమ లక్ష్యం. పూలే దంపతుల దృక్పధంలోనే పీడితుల్లో ఆదివాసులు, ముస్లింలు వంటి పీడిత సమూహాలు కూడా చేరే ఉన్నాయి. 1873లో సత్యశోధక సామాజ్ సంస్థను పూలే దంపతులు స్థాపించారు. ఇది మొట్టమొదటి కుల వ్యతిరేక ఉద్యమ సంస్థ దోపిడి వ్యవస్థల మీద ఆయన విమర్శజ్ఞానం అధికారాల కుమ్మక్కును గురించి ఆయన విశ్లేషణ. బ్రాహ్మణీయ మత పురాణ గ్రంధాలపై ఆయన విమర్శ, కులము, పితృస్వామ్యము కలిసి స్త్రీపై చెలాయిస్తున్న పెత్తనాన్ని ఆయన స్త్రీ పక్షపాతిగా విమర్శించిన పద్ధతిని సావిత్రిబాయి పూలే మెచ్చుకున్నది. విప్లవకారుడైన తన భర్తతో కలిసి సావిత్రిబాయి పూలే దాదాపు 66సంవత్సరముల పాటు చేసిన పోరాటాలు ఎదుర్కొన్న సమస్యలు

తగిన గుర్తింపు పొందడానికి కారణం. పండితవర్గాలలోను చాలామందికి ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగానే తెలుసు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పేదప్రజలు ముఖ్యంగా స్రీల విద్య అభివృద్ధికై కృషిచేసిన ఉద్యమకారిణిగా, స్త్రీ

విముక్తి పోరాట నాయకురాలిగా, కవియిత్రిగా కులము, పితృస్వామ్యము అనే శక్తులపై యుద్దానికి పూనుకున్న సాహసిగా సావిత్రిభాయి ఒక స్వతంత్ర అస్థిత్వాన్ని నిర్మించుకున్న వ్యక్తి. సావిత్రిభాయి పూలే వంటి వ్యక్తికి ఆధునిక భారత చరిత్రలో తగిన స్థానం లభించలేదంటే

మన జ్ఞానం శిష్టవర్గాల పట్టు ఎంతబలంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. తమ వ్యక్తిగత సామాజిక జీవితాన్ని వాళ్ళు సాధించిన భావ ఐక్యత వాళ్ళను సాటిలేని జంటగా నిలిచింది. భర్తతో పాటు విద్యావ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె తొలియవ్వనంలో బాలిక.

ఆ వయస్సులోనే ఆమే సాంప్రాదాయవాదులలను ఆధిపత్యవర్గాలను ధిక్కరించి స్త్రీలకు, దళితులకు పాఠశాలలు నడిపింది. ఈ ఆదర్శాల సాధనలో ఒక స్త్రీగా సావిత్రిభాయి ఎన్నో కష్టాలను ఎదుర్కొంది. ఆమెకు తన లక్ష్యాల పట్ల స్పష్టమైన దృక్పధం ఉంది. తనకు ఎదురైన సమస్యలను ఎవ్వరి సానుభూతిని కోరుకోలేదు. గతితర్కాన్ని మానవ సమాజంలోని వర్గవిభజనను గురించి లోతుగా అధ్యయనం చేసిన ఈనాటి కొందరు ఉద్యమకారులూ,పెమినిస్టులూ తమ జ్ఞానాన్ని వ్యక్తిగత అభివృద్ధికి మాత్రమే ఉపయోగించుకుంటూ ప్రజలను చైతన్యం పరచాల్సిన భాద్యత నుండి వైదొలగుతున్నారు. అటువంటి వాళ్ళతో పోల్చితే సావిత్రిభాయిది ఎంతో విప్లవాత్మకమైన జీవితం.

తత్వవేత్తలు ఈ ప్రపంచాన్ని ఎన్నో విధాలుగా అర్థం చేసుకున్నారు. అసలువిషయం దాన్ని మార్చటం ఎలాగనేదే అన్న విప్లవ తాత్వికులు మార్క్స్ హృదయఘోషకు అద్భుతమైన సమాధానంగా నిలుస్తాయి, సావిత్రిభాయి జీవితమూ, ఆచరణ ఆమె ఈ ప్రపంచాన్ని వివిధ రకాలుగా అర్థం చేసుకున్న వ్యక్తికాదు. ఆమె అవగాహన అతి సరళమైనది. ఈ ప్రపంచాన్ని మరింత మానవీయంగా, సంఘటితంగా, ప్రేమపూరితంగా రూపొందించాల్సిన అవసరమూ, అవకాశమూ సావిత్రిబాయి విశ్వాసం,ఆమె అంకితమైన తీరు అసామాన్యమైనది.

అదే ఆమెను ఒక విశిష్టమైన వ్యక్తిగా నిలిపింది. కుల వ్యతిరేక ఉద్యమాల్లోనూ స్త్రీల హక్కుల పోరాటంలోను సావిత్రిభాయి నిర్వహించిన పాత్ర సాటిలేనిది. పితృస్వామ్యానికి, కులవ్యవస్థకూ వ్యతిరేకంగా 18వ శతాబ్దంలో జరిగిన సామాజిక ఉద్యమాలన్నింటిలోనా నాయకత్వస్థానంలో కనపడే మహిళ ఆమె ఒక్కతే ఆధిపత్య వర్గాల చేతుల్లోని ఉద్యమాలకు ప్రత్యామ్నాయంగా నడిచిన సామాజిక సాంస్కృతికోద్యమాలలో సావిత్రిభాయి అగ్రభాగాన నిలిచింది. స్త్రీలు అణగారిన కులాలు చేసే ప్రతిఘటన పోరాటానికి ఆమె గొప్ప ప్రోత్సాహన్ని అందించింది. భారతదేశంలో మొట్టమొదటి మహిళా పాఠశాలను స్థాపించిన సావిత్రిభాయి, 1852లో ''మహిళాసేవమండల్'' అనే సేవ కేంద్రాన్ని కూడ నెలకొలిపింది.మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపరచడానికి దిక్కులేని స్త్రీలకు పిల్లలకు సావిత్రిభాయి ఇల్లే పునరావస కేంద్రంగా మారింది. ఆమె చేసిన మేదో కృషి మొత్తం కుల వ్యవస్థ, పితృస్వామ్యము అనే 2 సమస్యల చుటు కేంద్రికృతమైనది.



ఆదునిక విద్యావిదానాన్ని ఇంగ్లీషు అధ్యయానాన్ని ఆమె పూర్తిగా సమర్ధించి, కుల నిర్మూలనకై ఆంగ్ల అభ్యాసం అనే నినాదం ఆమె రాసిన ఎన్నో కవితల్లో దర్శనమిస్తుంది. సామాజిక పరిణామక్రమాన్ని నిర్ధేశించి రాజకీయాల్లో మతం, సంస్కృతి కీలకపాత్ర వహిస్తాయని తన భర్తలాగానే సావిత్రిభాయి కూడా విశ్వసించింది. పీడిత ప్రజలను భౌతికంగాను ఆర్ధికంగాను విముక్తి చేయడమే సావిత్రిభాయి పోరాటాల లక్ష్యం ఈ ఆదర్శాన్ని ఆమె కేవలం మాటల్లో వల్లించకుండా జీవితాంతం ఆచరించి చూపింది. ఆదిపత్య కులాల బెదిరింపులకు భయపడి పూలే తండ్రి గోవిందరావు ఈ దంపతులను ఇంటి నుండి వెళ్ళగొట్టే నాటికి సావిత్రికి 18 సంవత్సరాలు కాగా ఆమె భర్తకు 22 సంవత్సరాలు ఒక యువజంట తమ సౌఖ్యాలను పక్కనపెట్టి పీడితుల భంధ విముక్తి ఉద్యమానికి అంకితం అవ్వటం అద్భుతమైన విశేషం. భర్త చేస్తున్న ఉద్యమంలో అండగా నిలవడం తన భాద్యతగా భావించిన సావిత్రి అన్ని సమస్యలను ఎదురీదుతూ విద్యా సంభందమైన కార్యక్రమాల్లో ముందుకు సాగేలా పూలేను ప్రోత్సహించింది. నవంబర్ 16తేదిన విద్యాశాఖ అద్వర్యంలో బాలికల విద్యకై కృషి చేసినందుకు పూలే దంపతులను ప్రభుత్వం సత్కరించింది. బాలికల విద్యాబోదనపై ఆమె ఎక్కువ కాలాన్ని వెచ్చించడంతో విద్యార్ధినులపై సావిత్రిభాయి ప్రభావం బలంగా ఉండేది. ఆమె ఉపాన్యాసాలలో కొన్ని పుస్తక రూపంలో వచ్చాయి. సావిత్రిభాయి రాసిన ఉత్తరాలలో ఆనాటి స్త్రీల అనుభవాలు, జీవితాన్ని గురించిన ఆమె దృక్పధాలు ప్రతిబింబించడం వలన వాటికి చారిత్రక ప్రాదాన్యత చేకూరింది. ''శ్రమించి పనిచేయండి, శ్రద్ధగా ఆద్యయనం చేయండి, మంచి మార్గంలో నడవండి అనేది ఆమె నినాదం. మానవుల అభివృద్ధికి విద్య శ్రమ ఎంత అవసరమైనవో ఆమె పదేపదే నొక్కి చెప్పుతుండేది. స్త్రీలు,పురుషులతో అన్ని విధాల సమానులే తప్ప వారికి బానిసలు కాదని స్త్రీలకు విద్య అత్యంత ఆవశ్యకమని ఆమె బలమైన విశ్వాసం. అనాద పిల్లలకు ఆశ్రయం కల్పించడానికి 1863లో శరణాలయాన్ని ప్రారంభించారు.అందులోని పిల్లలపై సొంత తల్లిలా ఎనలేని శ్రద్ధ చూపించేది. పూలే దంపతులు పరస్పర ప్రేమానురాగంతో జీవించడంతో వీరికి ఒకరిపై ఒకరికి ప్రేమ, గౌరవం, అంకితభావం ఉండేవి. వారికి పిల్లలు కలుగకపోవడంతో వంశాంకురం కోసం మరో వివాహం చేసుకోమని బందువులు వత్తిడి చేసేవారు. దానికి ఆయన సంతానం కలుగకపోవటం అనేది ఒక్కరి లోపం వల్లనే కాదని దీనికి స్త్రీ ని నిందించడం అన్యాయం అన్నారు. లోపం పురుషుడులో ఉంటే స్త్రీ మరో వివాహం చేసుకుంటే దానికి భర్త అంగీకరిస్తాడా అని ప్రశ్నించారు. వీరికి పిల్లలు లేకపోవడంతో 1874లో ఒక పిల్లవాడ్ని దత్తత తీసుకున్నారు.ఆ పిల్లవాడు డాక్టర్ చదివాడు తమ శరణాలయానికి వచ్చి చేరిన స్త్రీలను సావిత్రిభాయి మాతృ హృదయం అక్కున చేర్చుకుంది. వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకులు తిరుగుబాటు చేసేలా వారిని చైతన్య పరిచి 1860లో సమ్మెను నిర్వహించారు. వివాహల వంటి శుభకార్యలను పురోహితులు లేకుండా నిర్వహించే విదానాన్ని వీరు ప్రారంబించారు. మన దేశంలో మొట్టమొదట సావాజిక వివాహం జరిపించింది సావిత్రిభాయి పూలే 1890లో నవంబరులో మహాత్మ పూలే మరణించినపుడు ఆయన అంత్యక్రియలు సమయంలో సావిత్రిబాయి స్థిరత్వంతో వ్యవహరించింది.

పూలేకు వరుసకు సోదరుడయ్యే వ్యక్తి అంత్యక్రియలు నిర్వదహించేందుకు ప్రయత్నించగా వారి దత్త పుత్రుడు యశ్వంత్ అడ్డుకున్నాడు ఈ విదానాన్ని ఆపడానికి సావిత్రిబాయి మందుకు వచ్చి తనే చితికి నిప్పు పెట్టింది భర్త చితికి భార్య నిప్పుపెట్టడం భరతదేశ చరిత్రలో అరుదైన సంఘటన. 1897లో పూనేలో అంటువ్యాదులు సోకినపుడు రోగులకు సేవచేయడంలో సావిత్రిబాయి రాత్రింబవళ్ళు పనిచేసింది.ఆ సందర్భంగా ఆమెకు ప్లేగు వ్యాది సోకడంతో 1897 మార్చి 10న ఆమె కున్యమూసింది.

భావితరాలకు ఉత్తేజం : మర్లపాటి రేణుక, ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు

ఒక ప్రక్క 1857లో సిపాయిల తిరుగుబాటు ఝాన్సీలక్ష్మీభాయి నేతృత్వంలో జరుగుతుండగా మరొ ప్రక్క సామాజిక విప్లవకారిణిగా సావిత్రిభాయి పూలే ఎదగటం ప్రదమ స్వాతంత్ర సంగ్రామంలో ఒక మలుపు. ఆ తిరుగుబాటు పరాయిపాలన మీద అయితే ఈ తిరుగుబాటు స్వదేశి దుష్కర మూకలమీద కావడం అదీ ఇద్దరు స్త్రీలు కావడం గొప్ప విశేషం అని యాదృచ్ఛికంగా వారివురు మహారాష్ట్ర కు చెందినవారు కావటం ఇంకా విశేషం అని రేణుక అన్నారు.

పెళ్ళి, పిల్లలు, ఇంటి చాకిరి, భర్త సేవ తప్ప మరో లక్ష్యమనేది స్త్రీకి లభించని కాలంలో సావిత్రిభాయి జీవించిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. సమానత్వభావంతో, పరస్పర గౌరవంతో సాగాల్సిన స్త్రీ పురుష సంభందానికి వారిద్దరి అనుబంధం గొప్ప ఉదాహరణ అన్నారు. తన భర్తతో పాటు హుందాగా తలెత్తుకుని నడిచిన సావిత్రిభాయి జీవితం భారతస్త్రీల విముక్తికి నిజమైన ఆదర్శంగా తరతరాలకు నిలిచి ఉందన్నారు. 19 శతాబ్దంలో ఆమె సాగించిన కృషి ముందు కులం,వర్గం, లింగవివక్ష వంటి శక్తులన్ని తల వంచక తప్పలేదని రేణుక అన్నారు.

కావేరి సీడ్స్‌తోఅధిక దిగుబడులు



కావేరి మిర్చి పంటను పరిశీలిస్తున్న రైతులు

కారేపల్లి జనవరి 2, మనం న్యూస్ : కావేరీ సీడ్స్‌తో అధిక దిగుబడులు వచ్చాయని కంపెనీ ప్రతినిధి పుప్పాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గాదెపాడు, సూర్యతండా,బీక్యాతండా గ్రామాల్లో కావేరి లిటిల్ హాట్ క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈసంధర్బంగా ప్రతినిధి మాట్లాడుతూ కావేరి విత్తనాలు వేసిన రైతులు సత్‌ఫలితాలుసాధించినట్లు తెలిపారు. ఈ క్షేత్రప్రదర్శన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్గొన్నారు. కావేరి విత్తనాలువేసిన రైతులు భూక్యా హనుమంతు, వీరన్నలను మిర్చి తోటలు ఏపుగా పెరిగి అధిక కాత రావటంతో దానికి వారు తీసుకున్న సస్యరక్షణ చర్యలను, అనుభవాలను ప్రదర్శనకు వచ్చిన రైతులు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో కంపెనీ సెల్స్ అధికారులు మల్లాది కిరణ్, చంద్ర, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



పినపాక, జనవరి 02 మనం న్యూస్ : మండలంలోని గోవిందాపురం, గడ్డంపల్లి గ్రామాలలో 16 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడి భవనాలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి వ్యవస్థ కోసం ప్రభుత్వం కొన్ని లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తుందని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అంగన్‌వాడి భవనాలు సరికొత్తగా రూపు దిద్దుకుంటున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక తహసీల్దార్ యునస్ సరీఫ్, ఎండిఓ గడ్డం రమేష్, వైస్ ఎంపిపి దాట్ల వాసు బాబు, మార్కెట్ కమిటి చైర్మన్ విజయ నిర్మల, రైతు సంఘం అధ్యక్షులు దొడ్డా శ్రీనివాస రెడ్డి, మండల అధ్యక్షులు ఉడుముల లక్ష్మరెడ్డి,గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గోన్నారు.

భూసేకరణను వేగవంతం చేయండి

కొత్తగూడెం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



కొత్తగూడెం, జనవరి 02, మనంన్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్ ఎత్తిపోతల పథకం పనులు వేగంగా కొనసాగేందుకు భూసేకరణ వేగవంతంగా చేపట్టాల్సిందిగా రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ జోషి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో భూసేకరణ పై విడియో కాన్ఫరేన్స్ జరిగింది. 31జిల్లాల కలెక్టర్లతో జిల్లాలతో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు కావాలసిన భూసేకరణ నిధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు భూసేకరణ పై నివేధించారు. సీతారామ ఎత్తి పోతల పథకంకై భూసేకరణ వేగవంతం జరుగుతుందని తెలిపారు. ప్రస్థుతం 17కోట్లకు నిధులు చెల్లించల్సిఉన్నదని మరో 50కోట్లు అవసరం ఉందని తద్వారా 600పైగా ఎకరాల భూసేకరణ జరిపించ వచ్చునన్నారు. జిల్లా ఇంజనీరింగ్ అండ్ చీఫ్ సుధాకర్ తెలియాచేస్తూ 150కోట్లతో పనులు చేపట్టామని 8ప్యాకేజిలుగా తీసుకున్నామని 4ప్యాకేజీల సనులు ముమ్మరం చేసినట్లు వివరించారు. తదనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ భూసెకరణ వివరాలు గ్రామస్థాయిలో తెలిసేలా ప్రకటనలను ఇవ్వాలన్నారు. మార్చి 31లోగా నిర్ధేశించిన లక్ష్యాలు నెరవేర్చేందుకు నిరంతరం శ్రమించాలని అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సంభందింత శాఖల సమన్వయంతో పనులు వేగంగా కొనసాగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాంకిషన్, ఇంజనీరింగ్ అండ్ చీఫ్ సుధాకర్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ రాములు, ల్యాండ్ అండ్ సర్వే ఏడి కుసుమ కుమారి, సీతరామ ప్రాజెక్ట్ ఈఈ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం సంతృప్తికరంగా ఉంది

మీడియా మిత్రులు స్నేహ భావంతో మెలుగుతున్నారు ❑ జిల్లా పౌర సంబంధాల సమాచార శాఖ అధికారి యం.శ్రీనివాసరావు

'మనం' తో ముఖాముఖి

డిపిఆర్ఓ శ్రీనివాసరావు



ఖమ్మం జనవరి 02, మనం న్యూస్ : ఖమ్మం జిల్లాలో ఉద్యోగం తనకు సంతృప్తి కరంగాఉందని జిల్లా పౌర సంబందాల, సమాచార శాఖ అధికారి యం.శ్రీనివాస రావు మంగళవారం మనం తో ముఖాముఖి లో పేర్కొన్నారు. వరంగల్ జిల్లా హన్మకొండలో జన్మించిన తాను అక్కడే తన విద్యను పూర్తి చేశానన్నారు. ప్రభుత్వం ఉద్యోగం పట్ల మక్కువతో జర్నలిజంలో మంచి నైపుణ్యం కలిగి ఉండటంతో పౌర సంబందాల సమాచార శాఖ లో ఉద్యోగం సంపాదించానన్నారు. 1987లో ఎపిఆర్‌వోగా అదిలాబాద్ జిల్లాలో మొదటి పోస్టింగ్ తీసకొవడం జరిగిందన్నారు. ఆ తరువాత వరంగల్ జిల్లా డివిజనల్ పిఆర్‌వోగా పని చేశానన్నారు. డిపిఆర్‌వో ప్రమోషన్ మీద 2017లో మార్చిలో ఖమ్మం జిల్లాకు వచ్చానన్నారు. తాను ఏడి మూర్తుజా ఉన్న సమయంలో వచ్చానని, భైఫర్ కేషన్ అనంతరం డిపిఆర్‌వోగా విదులు నిర్వహిస్తునన్నారు. సుమారు 400 మంది కళాకారులకు ఫించన్లు,జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వడంలో ఎలాంటి తారతమ్యలకు తావులేకుండా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఖమ్మం జిల్లాలో ఉద్యోగం చేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని, ఇక్కడి మీడియా మిత్రులు తనతో స్నేహ భావంతో మెలుగుతున్నారరని, ఎవైనా సలహాలు ఇచ్చినా వాటిని కాదనకుండా తీసుకుంటున్నానని అన్నారు. ఉన్నతాధికారులు సూచనలు తీసుకుంటూ జిల్లాలో ప్రభుత్వ పథకాల ప్రచారాన్ని పెంచడం జరుగుతుందన్నారు. శాఖ పరంగా కూడా సిబ్బంది తనకు ఎంతో ప్రోత్సహన్ని అందిస్తున్నారని 2018 లో ప్రజలకు,అధికారులకు మంచి ఫలితాలను తెచ్చి పెట్టాలని ఆయన కోరారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన ఆదివాసీలు





పినపాక, జనవరి 02 మనం న్యూస్ : లంబాడీలను ఎస్.టి జాబితా నుండి తొలగించాలని మంగళవారం రోజు పినపాక తహసీల్దార్ యునిస్ సరీఫ్ కు వినతి పత్రం ఆదివాసిలు అందించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు భారిగా ఆదివాసిలు చేరుకున్నారు. వారు గిరిజన సాంప్రదాయలను ప్రదర్శించారు. అనంతరం ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఎస్.టి జాబితా నుండి లంబాడీలను తొలగించకుంటే ఉద్యమాలు కొనసాగుతాయని, ఆదివాసిల హక్కులను లంబాడీలు కాలరాస్తున్నారని, ఆదివాసిలకు చెందాల్సిన ఉద్యోగాలను లంబాడీలు దొడ్డి దారిన ఏజన్సీ ధృవీకరణ పత్రాలు సంపాదించి ఉద్యోగాలు సంపాదిస్తున్నారు. ఇప్పటికైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి లంబాడీలను ఎస్.టి జాబితా నుండి తొలగించాలని వారు వినతి పత్రం అందిచారు. ఈ కార్యక్రమంలో ఇర్పా రామనాథం, మద్దెల సమ్మయ్య, గుమ్మడి గాంధి, సోయం విష్ణు మూర్తి, ఆలెం కోటి, కాయం శేఖర్, గౌవింద్ నాగేశ్, అర్జున్, దశరథం, సుశీల, బాయమ్మ, చంద్రకళ, తదితరులు పాల్గోన్నారు.

అరుణ్ సాగర్ అశయాలు నెరవేర్చాలి

ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్





వైరా జనవరి 02 మనం న్యూస్ : స్వర్గీయ తాళ్ళూరి అరుణ్‌సాగర్ జయంతి వేడుకలను వైరా లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో స్థానిక బాలవెలుగు పాఠశాలలో వైరా శాసన సభ్యులు బాణోత్ మదన్‌లాల్ కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అరుణ్‌సాగర్ ఆశయాలను పత్రిక ప్రతినిధులు అచరించాలని,మంచి కవిగా, జర్నస్టులుగా అనేక మంది మన్ననలను అరుణ్‌సాగర్ పోందారని అన్నారు.ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని డిస్ట్రిక్ 320ఈ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్యాబినేట్ సెక్రటిరీ వుంద్రు శ్యాంబాబు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఏడునూతల బుచ్చిరామారావు, సెక్రటరి, యేపూరి రాజారావు, మాదినేని సునీత, కొల్లి బేబి,నంబూరి మధు, వనమా విశ్వేశ్వరరావు, చింతనిప్పు వెంకటయ్య, పెరుమాళ్ళ కృష్ణమూర్తి కట్టా కృష్ణార్జునరావు, షేక్ పాషా, మాదినేని ప్రసాద్, నర్మద, జగన్నాదరావు, ప్రభాకర్, సిరిపూరం యంపిటిసీ మచ్చ వెంకటేశ్వరరావు, తన్నీరు జ్యోతి, తన్నీరు నాగేశ్వరరావు, తాతా నిర్మల, మీడియా ప్రతినిధులు దాసరి శ్రీనువాసరావు, గద్వాల రవీందర్, కోత్తా వెంకటేశ్వరరావు భూక్యాశ్రీను, నవతెలంగాణ రిపోర్టర్ మేరుగు కృష్ణ, సూతకాని శ్రీకాంత్ పులి కృష్ణార్జున్‌రావు, ఆదూరి ప్రేమ్‌కుమార్ సురేష్, వసంతరావు, రాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఎకనామిక్స్

1. కిందివాటిలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్సెస్)కి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
1) 64 2) 87 3) 96 4) 101
2. జీఎస్టీ విధించి, వసూలు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం లోని ఎన్నో అధికరణ కల్పిస్తోంది?
1) 120 2) 210
3) 246 4) 301
3. ప్రస్తుత జీఎస్టీలోని భాగాలేవి?
1) సీజీఎస్టీ (Central Goods and Services Tax), ఎస్‌జీఎస్టీ (State Goods and Services Tax), యూటీజీఎస్టీ (Union Territory Goods and Services Tax)
2) ఐజీఎస్టీ (Integrated Goods and Services Tax)
3) 1, 2 4) పైవేవీ కావు
4. జీఎస్టీకి సంబంధించిన అంశాలకు అధికార కేంద్రమైన జీఎస్టీ కౌన్సిల్‌కు ఎవరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?
1) రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి
2) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి
3) ప్రధానమంత్రి
4) కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి
5. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయ ప్రక్రియలో అవసరమైన కోరం?
1) సభ్యుల్లో 1/4 వంతు
2) సభ్యుల్లో 1/2
3) మొత్తం సభ్యులు
4) సభ్యుల్లో 10 వంతు
6. ఒక వ్యక్తి వ్యాపార లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలకు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
7. ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక తరగతి ఉన్న రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
8. కాంపోజిట్ డీలర్ ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ?
1) రూ.75 లక్షల వరకు
2) రూ.1 కోటి వరకు
3) రూ.3 వరకు
4) రూ.5 కోట్ల వరకు
9. జీఎస్టీలో భాగంగా వస్తువుల విభజనకు ఉపయోగిస్తున్న విధానం?
1) ఎబీఎస్ కోడ్ 2) ఐఎస్‌బీఎస్ కోడ్
3) ఐపీసీ కోడ్ 4) హెచ్ఎస్ఎన్ కోడ్
10. జీఎస్టీకి దోహదం చేయడానికి ఉపయోగిస్తున్న కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ ఏది?
1) జీఎస్టీడీ 2) జీఎస్టీఎం
3) జీఎస్టీటీ 4) జీఎస్టీఎన్
11. జీఎస్టీ చట్టంలోని 171 సెక్షన్‌లో **Anti Profiteering** తో కలిగే ప్రయోజనం?
1) వినియోగదారులపై భారం తగ్గుతుంది
2) విదేశీ వ్యాపారం పెరుగుతుంది
3) కేంద్రపాలిత ప్రాంతాలకు లాభం చేకూరుతుంది
4) పైవన్నీ
12. ఒక వ్యాపారస్తుడు తాను కొనుగోలు చేసిన వివిధ వస్తువులకు ముందుగానే చెల్లించిన పన్ను విలువ తగ్గించి, తాను కొత్తగా తయారుచేసిన వస్తు విలువలకు మాత్రమే పన్ను కట్టడాన్ని ఏమంటారు?
1) రిటర్న్ దాఖలు చేయడం
2) ఇన్వాయిస్ రూపొందించడం
3) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడం
4) పైవేవీకావు
13. జీఎస్టీ విధానంలో కంప్యూటర్ ఆధారిత సహాయం కోసం ప్రభుత్వం 34 కంపెనీలను ఎంపిక చేసింది. వాటిని ఏమని పిలుస్తారు?
1) ఏఏఆర్ (Authority for Advance Rulings)
2) జీఎస్‌పీ (GST Suvidha Provider)
3) ఎస్ఏడీ (Special Additional Duty of customs)
4) పైవేవీకావు
14. జీఎస్టీలో సాధారణ పన్ను రేట్లు ఎన్ని?
1) 2 2) 3 3) 4 4) 5
15. బంగారంపై జీఎస్టీ రేటు ఎంత?
1) 1 శాతం 2) 2 శాతం
3) 3 శాతం 4) 4 శాతం
16. ప్రస్తుత జీఎస్టీ పరిధిలో లేకుండా రాష్ట్రాల పన్ను వ్యవస్థలోనే ఉన్న అంశం ఏది?
1) ఎక్సైజ్ 2) పెట్రోలియం ఉత్పత్తులు
3) ఎలక్ట్రిసిటీ 4) పైవన్నీ
17. జీఎస్టీ అమలు వల్ల ఎదురయ్యే నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఎన్నేళ్లు సహకారం అందించనుంది?
1) ఐదేళ్లు 2) నాలుగేళ్లు
3) మూడేళ్లు 4) రెండేళ్లు
18. జీఎస్టీ అమల్లో ఎదురయ్యే నష్టాల అంచనాకు ఏ సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్నారు?
1) 2014 - 15 2) 2015-16
3) 2016-17 4) 2017-18
19. జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు ఆశించిన ఆదాయం కంటే ఎంత శాతం తగ్గితే దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది?
1) 12 శాతం 2) 13 శాతం
3) 14 శాతం 4) 15 శాతం
20. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) ఫరీదాబాద్ 2) న్యూఢిల్లీ
3) గుర్గావ్ 4) ఆగ్రా
21. కిందివాటిలో జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలేవి?
1) ధరల నియంత్రణ
2) ప్రజలపై చేసే సంక్షేమ వ్యయంలో పెరుగుదల
3) ఎగుమతుల ప్రోత్సాహం 4) పైవన్నీ
22. వనజ ఎన్.శరణ్ ప్రస్తుతం దేనికి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు?
1) సీబీఈసీ (Central Board of Excise and Customs)
2) జీఎస్టీఎన్ (Goods and Service Tax Network)
3) జీఎస్టీ కౌన్సిల్
4) జీఎస్పీ (GST Suvidha Provider)
23. జీఎస్టీ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ ఏది?
1) 10404 2) 14404
3) 14440 4) 10444
24. జీఎస్టీలో భాగంగా వ్యాపారస్తుల పనితీరును గుర్తించడానికి అమల్లోకి తెచ్చిన కొత్త విధానం?
1) సిబిల్ రేటింగ్ 2) క్రెడిట్ రేటింగ్
3) కంప్లైన్స్ రేటింగ్ 4) ఫార్వర్డ్ ట్రేడింగ్
25. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ఎక్కడ ఉంది?
1) గుర్గావ్ 2) ఫరీదాబాద్
3) ఆగ్రా 4) న్యూఢిల్లీ
26. జీఎస్టీని నిర్వచించే ఆర్టికల్ ఏది?
1) 126 2) 266
3) 366 (12A) 4) 441 (2B)
27. కిందివాటిలో జీఎస్టీ నుంచి మినహాయింపు పొందినవి ఏవి?
1) సెజ్ వ్యవహారాలు
2) సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్
3) 1, 2 4) పైవేవీకావు
28. ఎంతమేరకు వార్షిక ఆర్థిక లావాదేవీలు చేసేవారు తమ ఇన్వాయిస్‌ల్లో హెచ్ఎస్ఎన్ కోడ్‌లు ఉపయోగించాల్సిన అవసరం లేదు?
1) రూ.1.5 కోట్ల కంటే తక్కువ
2) రూ.2.5 కోట్ల కంటే తక్కువ
3) రూ.3.5 కోట్ల కంటే తక్కువ
4) రూ.4.5 కోట్ల కంటే తక్కువ
29. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు ఎంత శాతం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటారు?
1) 10 శాతం 2) 90 శాతం
3) 80 శాతం 4) 20 శాతం
30. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తుల్లో ఎంత శాతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటారు?
1) 20 శాతం 2) 30 శాతం
3) 40 శాతం 4) 50 శాతం
31. రూ.75 లక్షలకుపైగా వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులను జీఎస్టీలో ఏమని వ్యవహరిస్తారు?
1) కాంపోజిట్ డీలర్ 2) రెగ్యులర్ డీలర్
3) ప్రాధాన్యతా డీలర్
4) హెచ్ఎస్ఎన్ డీలర్
32. జీఎస్టీలో వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించేది?
1) బీఐఎన్ 2) యూఐఎన్
3) యూడీఐఐ 4) టీపీపీ
33. కొన్ని రకాల ఖరీదైన, అరుదైన లోహాలు, రాళ్లపై ఏర్పాటు చేసిన జీఎస్టీ స్లాట్?
1) 3 శాతం 2) 17 శాతం
3) 18 శాతం 4) 0.25 శాతం
34. వ్యాపారస్తులకు ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో తిరిగి చెల్లించే రిఫండ్‌ల సహాయంతో ఏపీ జీఎస్టీ చట్టం ఏర్పాటు చేసిన నిధి?
1) ఉత్పత్తిదారుల సంక్షేమనిధి
2) వినియోగదారుల సంక్షేమ నిధి
3) గ్రామీణ సంక్షేమ నిధి 4) పైవన్నీ

సమాధానాలు

1) 4; 2) 3; 3) 3; 4) 2;
5) 2; 6) 1; 7) 2; 8) 1;
9) 4; 10) 4; 11) 1; 12) 3;
13) 2; 14) 3; 15) 3; 16) 4;
17) 1; 18) 2; 19) 3; 20) 1;
21) 4; 22) 1; 23) 2; 24) 3;
25) 1; 26) 3; 27) 3; 28) 1;
29) 2; 30) 4; 31) 2; 32) 2;
33) 4; 34) 2.

పర్యావరణం

1. ఐక్యరాజ్యసమితి 'జీవవైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?
1) 2001-10 2) 2011-20
3) 2021-30 4) 1991 - 2000
2. 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?
1) ఏప్రిల్ 22 2) మే 22
3) జూన్ 20 4) డిసెంబర్ 21
3. **Convention on Biological Diversity** అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?
1) యునెస్కో 2) యూఎన్ఈపీ
3) 1, 2 4) ఏదీకాదు
4. భారత్‌లోని ఏ ప్రాంతంలో లయన్ టెయిల్డ్ మకాక్ అనే కోతి కనిపిస్తుంది?
1) పశ్చిమ కనుమలు
2) ఈశాన్య హిమాలయాలు
3) తూర్పు కనుమలు
4) అండమాన్ నికోబార్ దీవులు
5. **Conservation International** అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?
1) మెక్సికో 2) నైరోబీ
3) లండన్ 4) వాషింగ్టన్
6. ప్రపంచంలోని 17 మెగా బయో డైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?
1) శ్రీలంక 2) వెనెజువెలా
3) కొలంబియా 4) ఇండోనేసియా
7. భారతదేశంలో ఎన్ని టైగర్ రిజర్వులు ఏర్పాటు చేశారు?
1) 46 2) 48
3) 50 4) 52
8. జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న Convention on Biological Diversity (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 1993 2) 1994
3) 1995 4) 1996
9. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?
1) చెన్నై 2) బెంగళూరు
3) తిరువనంతపురం 4) గాంగ్‌టక్
10. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (UNEP) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూఢిల్లీ
3) వాషింగ్టన్ 4) నైరోబీ
11. దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?
1) గిర్ అడవులు
2) వేనాడ్ అభయారణ్యం
3) పెంచ్ జాతీయ పార్కు 4) పైవన్నీ
12. రెండు భిన్న ఆవరణ వ్యవస్థల మధ్య ఉన్న పరివర్తన ప్రాంతాన్ని ఏమంటారు?
1) ఎకోటైప్ 2) ఎకోటోన్
3) సినటైప్ 4) ఇకార్డ్
13. ఆవరణ వ్యవస్థ (**Eco system**) అనే పదాన్ని ప్రతిపాదించినవారు?
1) ఎ.జి.టాన్స్‌లే 2) ఇ.పి.ఓడం
3) ఎర్నెస్ట్ హెకెల్ 4) క్లెమెంట్స్
14. ఆవరణ శాస్త్రాన్ని జీవ సమాజాల విజ్ఞానంగా నిర్వచించింది ఎవరు?
1) క్లెమెంట్స్ 2) క్రెబ్స్
3) హెకెల్ 4) ఓడం
15. ఒక భౌగోళిక ప్రాంతంలోని భిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని ఏమంటారు?
1) జనాభా 2) జీవ మండలం
3) జీవ సమాజం 4) జీవగోళం
16. కింద పేర్కొన్న ఆవరణ వ్యవస్థల్లో అత్యంత బలహీనమైంది ఏది?
1) ఆకురాల్చే అడవి
2) వర్షాధార అడవి
3) గడ్డి నేల
4) టండ్రా
17. దేశంలో సింహాలు ఎక్కువగా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) మధ్యప్రదేశ్ 4) పైవన్నీ

సమాధానాలు

1) 2; 2) 2; 3) 2; 4) 1;
5) 4; 6) 1; 7) 3; 8) 1;
9) 1; 10) 4; 11) 1; 12) 2;
13) 1; 14) 1; 15) 3; 16) 4;
17) 1.

Which country won the South Asian Basketball Association?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జనరల్ అవేర్‌నెస్

1. The Reserve Bank of India has identified which of the following as a Domestic Systemically Important Bank (D-SIB) in September 2017? (This is the third D-SIB after SBI and ICICI Bank)
1) HDFC Bank 2) Axis Bank
3) Oriental Bank of Commerce
4) Punjab National Bank
5) None of these

2. Temple Trees is the official residence of the Prime Minister of which of the following countries?
1) Cambodia 2) Sri Lanka
3) Thailand 4) Myanmar
5) Nepal

3. Union Minister for Women and Child Development Maneka Gandhi inaugurated India's first Centre for Animal Law in which of the following cities in September 2017?
1) Bangalore 2) Jaipur
3) Hyderabad 4) Kochi
5) Chennai

4. Who is the author of the book "A Life of Adventure and Delight"?
1) Amish Tripathi
2) Amitav Ghosh
3) Cyrus Mistry
4) Akhil Sharma
5) Chetan Bhagat

5. Salahuddin Rabbani visited India recently. He is the Minister of Foreign Affairs of which of the following Asian countries?
1) Iran 2) Malaysia
3) Indonesia 4) Pakistan
5) Afghanistan

6. Which of the following countries funds the UNESCO King Sejong Literacy Prize?
1) Singapore 2) Thailand
3) South Korea 4) Japan
5) Philippines

7. Who suggested 10 Noble Commitments for global transformation at the 9th BRICS Summit in September 2017?
1) Xi Jinping 2) Jacob Zuma
3) Vladimir Putin
4) Narendra Modi
5) Michel Temer

8. Where is the famous 16th century Sidi Saiyyed mosque located? (Japan Prime Minister Shinzo Abe visited this historic mosque in September 2017)
1) New Delhi 2) Mumbai
3) Agra 4) Ahmedabad
5) Jaipur

9. Prime Minister Narendra Modi visited the Ananda Temple in Bagan city in September 2017. It is located in which of the following countries?
1) Nepal 2) Sri Lanka
3) Myanmar 4) Bhutan
5) Cambodia

10. Liliane Bettencourt, the world's wealthiest woman, passed away on September 21, 2017. She was heiress to L'Oreal, the world's largest cosmetics company based in:
1) Germany 2) France
3) UK 4) USA
5) Italy

11. Which Australian city hosted the Commonwealth Weightlifting Championships in September 2017?
1) Gold Coast 2) Perth
3) Sydney 4) Melbourne
5) Brisbane

12. Who is the author of the book "How India Sees the World-Kautilya to the 21st Century"?
1) Aparna Pande
2) Shyam Saran
3) Shivshankar Menon
4) Harsh V. Pant 5) Prashant Jha

13. Vnesheconombank or VEB is a development bank owned by the government of which of the following countries?
1) Brazil 2) Germany
3) Russia 4) South Africa
5) France

14. Jimmy Morales is facing corruption charges. He is the President of which of the following countries?
1) Mexico 2) Belize
3) Honduras 4) Guatemala
5) El Salvador

15. Sapar Isakov is the Prime Minister of which of the following countries?
1) Kyrgyzstan 2) Armenia
3) Belarus 4) Azerbaijan
5) None of these

16. Which country will host the 2019 edition of the Commonwealth (Youth, Junior and Senior) Weightlifting Championships?
1) England 2) Scotland
3) India 4) South Africa
5) Canada

17. Mark Beaumont set the world record by cycling around the world in just 79 days. He belongs to which of the following countries?
1) USA 2) UK
3) Australia 4) New Zealand
5) None of these

18. Which country won the South Asian Basketball Association (SABA) Under-16 Championship in Kathmandu in September 2017?
1) Nepal 2) Bhutan
3) Bangladesh 4) India
5) Maldives

KEY

1) 1 2) 2 3) 3 4) 4 5) 5
6) 3 7) 4 8) 4 9) 3 10) 2
11) 1 12) 2 13) 3 14) 4 15) 1
16) 3 17) 2 18) 4

How did you break this glass..

కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఇంగ్లిష్

ACTIVE AND PASSIVE VOICE

In a sentence where the subject is the doer of the action, the verb is said to be in the active voice. In a sentence where the subject is the sufferer or receiver of the action, the verb is said to be in the passive voice.

Active Voice

Lions attacked the travellers.
Her beauty struck me deeply.

Passive Voice

The travellers were attacked by lions.
I was deeply struck by her beauty.

Rules to remember
(Changing Active into Passive)

» The object of Active voice becomes the subject of Passive voice.
» The verb splits into two ('be' form + v_3 form)
» The tense remains unchanged.
» The subject of active voice becomes the object of passive voice.
» It is added with a preposition 'By'.

Change of pronoun:

Active Voice		Passive Voice
I	→	Me
You	→	You
He	→	Him
She	→	Her
They	→	Them
We	→	Us
It	→	It

Passive Voice without 'by+object'

If the subject of a sentence in active voice is vague/unclear/understood/unnecessary, we need not mention it in passive voice.

E ... ll over the world. (A.V)
English is spoken all over the world. (P.V)

T ... *sh*
n ... *oi*
1) Future continuous tense
2) Present perfect continuous tense
3) Past perfect continuous tense
4) Future perfect continuous tense

→ In case of two objects (Direct object and Indirect object), Indirect object can be made the subject of the passive voice.

S V I.O. D.O.

E ... matter (A.V.)
He was informed the matter by him. (P.V.)

Changing Imperatives into P.V.
Let - Sub - be - v_3
(Commands /Orders)

Remember this.
Let this be remembered.
Pick up the stick.
Let the stick be picked up.

→ **(Requests)**
Please take your seat. (A.V.)
You are requested to take your seat. (P.V.)
Kindly grant me leave. (A.V.)
You are requested to grant me leave. (P.V.)

→ **(Advice)**
Study well (A.V.)
You are advised to study well. (P.V.)
Consult the doctor. (A.V.)
You are advised to consult the doctor. (P.V.)

Changing Infinitives and Gerunds

I want to buy a car (A.V.)
I want a car to be bought (P.V.)
She will have to complete the work (A.V.)
The work will have to be completed by her (P.V.)

P
P

1. Identify the active form of the sentence. (They informed him all the matter ...)
"She likes being admired".
1) She likes to admiring others
2) She likes admiring others
3) She likes people admiring her
4) She would like if she admired others.

2. Identify the passive form of the sentence. (*A*
Everyone in the village liked Rip.
1) Rip liked everyone in the village
2) Rip was liked by everyone in the village
3) Everyone liked Rip
4) Rip was being liked by every one in the village

People speak English ...

3. Identify the correct passive sentence. (... *T*
1) A nice house is had by them
2) I am not fitted by my shoes
3) A Greek goddess is resembled by Sriya
4) The furniture was broken up for firewood

4. Identify the correct passive voice for the following sentence.
(*T* *1*
All the ministers will see the PM off at the airport.
1) The PM will seen be off at the air port by all the ministers
2) The PM will be see off by all the ministers at the airport
3) The PM will be seen off by all the ministers at the airport
4) The PM will be saw off all the ministers at the airport

5. How did you break this glass without using any tool?
(*T P 1*
1) How did the glass be broken without using any tool?
2) How is this glass broken by you without using any tool?
3) How would be this glass broken without using any tool?
4) How was this glass broken by you without using any tool?

6. The matter will have to be dealt with urgently.
1) We have to dealt with the matter urgently
2) We had to deal with the matter urgently
3) We will have to deal with the matter urgently
4) We will have to dealt with the matter urgently

S 7 P)

KEY

1) 3 2) 2 3) 4 4) 3 5) 4 6) 3.

సి.ఐని మర్యాదపూర్వకంగా కలిసిన యెర్రా కామేష్



కొత్తగూడెం టౌన్, జనవరి 02, మనంన్యూస్: కొత్తగా భాధ్యతలు స్వీకరించిన కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సి.ఐగా కన్నం కుమారస్వామి ని భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు యెర్రా కామేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో భాద్యతలు స్వీకరించిన మీరు మీ యెక్క వృత్తి రీత్యా మీ యొక్క కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్ధదర్శి కందుల విష్ణు వర్ధన్, యువమోర్చా నాయకులు సాయి, హరిక్రిష్ణ, మణిసాయి, అజయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బయోమెట్రిక్ విధానం ప్రారంభం



రేషన్ బయోమెట్రిక్ విధానం ప్రారంభిస్తున్న దృశ్యం

టేకులపల్లి, జనవరి2, మనంన్యూస్; మండలంలోని బేతంపూడి పంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా రేషన్ దుకాణాల్లో ప్రవేశ పెట్టిన బయోమెట్రిక్ విధానం మంగళవారం స్థానిక తహసీల్దార్ అంజం రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోమోట్రిక్ విధానంతో అర్హులైన రేషన్ కార్డుదారులకు నిత్యావసర వస్తువులు అందించాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అన్ని రేషన్ షాపుల డీలర్లకు ఈ పాస్, ఎలాక్ట్రానిక్ కాంటాల యంత్రాలు అందించామని అన్నారు. బయోమెట్రిక్ విధానంతొ కార్డుదారులుకు న్యాయం జరుగుతుందని, ఏలాంటి అవకతవకలు జరగడానికి వాలు ఉండదని, రేషన్ పంపిణి అంతా కూడా పారదర్శకంగా ఉంటుందని అన్నారు. లబ్ధిదారులు వేలి ముద్రల సహాయంతో బయోమెట్రిక్ విధానం కోనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఊకే శేఖర్‌రావు, సంతులాల్, రామ, గోగ్గెల శ్రీరాములు, హెమచందర్, బాలు తదితరులు పాల్గోన్నారు.

త్రీటౌన్‌లో టి.మాస్ నాయకుల సర్వే

ఖమ్మం జనవరి 2, మనం న్యూస్ ః నాలుగేండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలన మాటలలో గొప్పగా ఉందని, చేతల్లో శూన్యమైందని, ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని టి.మాస్ జిల్లా కన్వీనర్ యర్రా శ్రీకాంత్ పేర్కొన్నారు. స్టానిక 48వ డివిజన్‌లో సాయిబాబా టెంపుల్ సెంటర్‌లో టి.మాస్ డివిజన్ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో మమత హాస్పటల్ రోడ్, లకారం చెర్వు అభివృద్ధిపై పెడుతున్న శ్రద్ధ ప్రజా నివాస ప్రాంతాల్లో రోడ్లు, డ్రయినేజీలు, ఇతర సమస్యలపై ఎంఎల్ఏ, మంత్రి మేయర్‌కు లేదన్నారు. ప్రజా ఉపయోగ పని చేసేలాగా ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చేందుకు టి.మాస్ ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 48 డివిజన్‌లో పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయి. అండర్ బ్రిడ్జి సమస్య పరిష్కారం కావడం లేదని స్థానికులు తెలిపారు. మేకల నారాయణనగర్, గణేష్ నగర్, మజీద్ వెనుక, వెంకటేశ్వర నగర్, పద్మావతి నగర్‌లలో లింక్ రోడ్లు, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, డ్రయినేజీలను నిర్మించాలని తెలిపారు. పార్క్ ఏరియాలో శానిటేషన్ వర్కర్లను కేటాయించాలని కోరారు. రైల్వే ట్రాక్ పక్కన ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని గ్రీన్‌బెల్ట్ చేయాలని, వాకర్స్‌కు, సీనియర్ సిటిజన్స్‌కు సిట్టింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి టి.మాస్ ఉద్యమిస్తుందని యర్రా శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం త్రీటౌన్ కార్యదర్శి టి.లింగయ్య, డి.రవి, టి.మాస్ నాయకులు శీలం వీరబాబు, ఎస్‌కె ఖాసీం, యడ్లపల్లి లక్ష్మయ్య, శాబాసు వెంకటరమణ, పిట్టల చంద్రశేఖర్, ఉదయగిరి రంగయ్యానాయుడు, వి.వెంకటనర్సయ్య, పాటిబండ్ల కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, కందుల శ్రీధర్, పావూరి నాగేష్, పి.బాలాజీ, కుంచాల వెంకట్రాములు, డేగా బాబు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను బర్తరఫ్ చేయాలి



కొత్తగూడెం టౌన్, జనవరి 02, మనంన్యూస్: మంగళవారం వార్తాపత్రికలలో కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ పై వచ్చిన ఆరోపణలపై వెంటనే జ్యూడిషియల్ విచారణ చేపట్టాలని కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ తరపున జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దుంపల ఓంప్రకాశ్ మాట్లాడుతూ మున్సిపల్ ఆఫీసుకు వివిద పనులపై వచ్చిన ప్రజల పట్ల అమర్యాదగా ప్రవర్తించడం పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఇంటరి మహిళలను లైంగిక వేధింపులకు గురిచేయడం జరగుచున్నదని సదురు మహిళలు బయటకు చెప్పుకోలేక అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని, ముఖ్యంగా కొత్తగూడెంలో అనేక సంవత్సరాలుగా నివాసముంటున్న వారికి పట్టాలు లేనందున, మున్సిపల్ కమీషనర్ ఇష్టరాజ్యంగా సదరు స్థలాలను ఖాళీచేయించడం స్థలాలలో బొడ్లు పాతడం జరుగుతుందని తెలిపారు. ఈ విధంగా తన ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం మున్సిపల్ కమాషనర్ షిఫి ఉల్లాను వెంటనే తన పదవి నుండి బర్తరఫ్ చేయాలని కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విషయంలో కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రానున్న కాలంలో అన్ని పార్టీలను కలుపుకొని సదరు కమీషనర్‌ను స్పస్పెండ్ చేసే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటేశ్, వీరబాబు, మధు, మనాసింగ్, భార్గవ్, నాని, పవన్, క్రిష్ణ, బోస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమానికి ఆదివాసి ఎమ్మెల్యేలు కలసి రావాలి

కొత్తగూడెం టౌన్, జనవరి 02, మనం న్యూస్: కొత్తగూడెం పట్టణంలో మంగళవారం అంబేద్కర్ భవన్ లొ ఆదివాసి సంఘాల సమన్వయ కమిటి సమావేశంలో జెఏసి రాష్ట్ర ఛైర్మన్ దాట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ లంబాడలను ఎస్టీ జాబితనుండి తొలగించాలని 2007 సంవత్సరం నుండి ఆదివాసి సంక్షేమ సంఘాలు పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. లంబాడలకు రాజ్యాంగ బద్దంగా 342 అర్టికల్ 3ప్రాకారం గుర్తించ బడలేదని పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందలేదని లంబాడలను ఎస్టీలుగా కలిపినట్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏమి ఆదారాలు లేవని సమాచార హక్కు చట్టం ప్రకారం తెలిపారు. లంబాడలను ఎస్టీ జాబితనుండి తొలంగించాలని ఆదివాసి సంక్షేమ పరిశత్ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించడం జరిగిందన్నారు. చట్ట విరుద్దంగా లంబాడలు 40సంవత్సరాలుగా ఆదివాసుల విద్య,ఉద్యోగ,రాజకీయ, సంక్షేమ పథకాలను దొపిడి చేశారని ఆయన ఆరోపించారు. ఆదివాసుల ఉద్యమానికి రాజకీయ పార్టీలలో ఎమ్మెల్యే పదవులు అనుభవిస్తున్న ఆదివాసులు ఉద్యమానికి అండగా ఉండి పోరాటం చేసి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలన్నారు. ఎజెన్సి ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసి ఉద్యమాన్ని నీరుకార్చేవిధానాలను



మార్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసి ఛైర్మన్‌గా నాగబోయిన చంద్రన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు 20 మంది సభ్యులను జిల్లా కమిటి మెంబర్లగా ప్రకటించారు. అనంతరం జెఏసి నిర్వహించబోవు భవిష్కత్ ఉద్యమ ప్రణాళికను సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి, ఫిబ్రవరి మాసల్లొ కార్యక్రమాలను చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జెఏసి నాయకులు సనపకోటేశ్వరరావు , ఖాయం అరుణ, పూణెం రాంచందర్‌రావు, సత్యనారాయణ, నాగ బొయిన చంద్రయ్య, వెంకట నర్సయ్య, శెట్టిపల్లి రజిని బాబు, బట్టు కనకరాజు. తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యల పోరాటంలో సతీష్ విజయం సాధించారు

కొత్తగూడెం టౌన్, జనవరి 02, మనంన్యూస్: ఇటివల అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న సతీష్ గుండపనేని (తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం)బిసి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మేదరబస్తీలోని సంఘ కార్యాలయంలో బిసి సంఘ సభ్యులు సతీష్ గుండపనేనిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ముదురుకొళ్ల కిషోర్ మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలకై సతీష్ గుండపనేని పోరాడుతున్న విధంగా రాష్ట్రంలో ఎవరు పోరాటం చేయడం లేదన్నారు. ఆ పోరాట ప్రతిభకు ఈ అవార్డు దక్కడం హర్షణీయమన్నారు. దివ్యాంగుల సంఘ సమస్యల పరిష్కారానికి అందరూ కలసి ఐక్యంగా పోరాటాలు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు లగడపాటి రమేష్, శ్రీనివాస్, బిసి సంఘాల పట్టణ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, రమేష్,



వెంకట్, రాములు, సీతారాం, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆళ్ళపల్లి, జనవరి 02, మనం: నూతన సంవత్సర 2018క్యాలెండర్‌లను జెడ్పీటీసీ గొగ్గెల లక్ష్మి, టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ జె.రాంబాబు, మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు జీ.మోతీలాల్, సీఎచ్. శ్రీనివాసలు మంగళవారం ఆశ్రమ పాఠశాల అనంతోగు ఆవరణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ జోగ రాంబాబు మాట్లాడారు. విద్యా సమస్యల పరిష్కారంలో ఉదాసీన వైఖరి విడనాడాలని, రాష్ట్ర ప్రభుత్వ న్యాయస్థానాల అనుమతులు తీసుకొని బదిలీలు,పదోన్నతులు కల్పించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని, భాష పండితులకు పదోన్నతులు కల్పించాలని స్పెషల్ టీచర్లకు ఇంక్రిమెంట్లు మంజూరుచేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సీఆర్టీలను రెగ్యూలర్ చేయాలని,జీపీఎస్ ఋణాల చెల్లింపులో ఆర్థికశాఖ ఆకాంక్షాలను ఎత్తివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కె.ఎర్రయ్య, కె.లాలయ్య, ప్రేమ్‌సింగ్, నాగేంద్రబాబు, రాజు, వసంతరావు, సునంద, పూర్ణ, వసంత, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత అవగాహన సదస్సు

కొత్తగూడెం టౌన్, జనవరి 02, మనంన్యూస్: కొత్తగూడెం పోస్టఫీస్ సెంటర్ నందు గల సుబోధిని కొచింగ్ సెంటర్‌లో నేడు ఉదయం 10గం॥లకు జూనియర్ లైన్‌మాన్, విఆర్‌వో, కానిస్టేబుల్ పరిక్షార్ధుల కొరకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ కాళేశ్వరరావు తెలిపారు. జూనియర్ లైన్‌మెన్ పరీక్ష కొరకు 30 రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిసున్నట్లు ఐ.టి.ఐ ఎలక్ట్రికల్ అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 991296617 నంబర్‌ను సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ జయరాజ్, రమేష్, ఇంచార్జ్ కేశవ్ , కిరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఏ.బీ బర్ధన్‌కు ఘన నివాళి

మణుగూరు రూరల్ , జనవరి 02, మనం న్యూస్ : పేద ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలే పోరాంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన మహాయోదుడు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ.బీ బర్ధన్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం ఏ.బీ బర్ధన్ ద్వితీయ వర్ధంతిని స్మరించుకుంటే విద్యార్ధి ఉద్యమం నుండే చురుకైన పాత్ర పోషించి , విద్యార్ధి యువజన సంఘాలలో పని సీపీఐ రాష్ట్ర నాయకుడిగా, జాతీయ స్ధాయిలో క్రియాశీలకంగా రాజకీయనాయకుడిగా, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన పేదల పక్షపాతి, నిరాడంబరుడు ఏ.బీ బర్ధన్ అని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. జాతీయ కార్యదర్శిగా కొనసాగుతూనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రజల పక్షాన నిలబడిన పార్టీ సీపీఐ అని, జాతీయ స్ధాయిలో అనేక సంక్షేమాల కోసం ఉద్యమాలు నిర్వహించిన ఏ.బీ బర్ధన్‌కు సీపీఐ , ప్రజా సంఘాలు ఘనంగా నివాళులు అర్పించారు. ఇలాంటి వ్యక్తిని పార్టీ కోల్పోవటం బాధకరమన్నారు. ఆయన మరణం వృదాకాదని ఆయన పోరా స్ఫూర్తితోనే పోరాటాలు సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాస్కర్, రసుల్, మోహన్ పాల్గొన్నారు.

బర్ధన్ ఆశయాలకు పునరంకితమవుదాం

కొత్తగూడెం టౌన్, జనవరి 02, మనంన్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ నేత ఎబి బర్ధన్ ఆశయాల సాధన కోసం పార్టీ శ్రేణులు పునరంకితం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష కోరారు. ఏబి బర్ధన్ రెండో వర్ధంతి సందర్భంగా చుంచుపల్లి మండల పరిధిలోని మేషన్ కాలనీలో బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసి సంస్మరణ సభలో సాబీర్ మాట్లాడుతూ భర్ధన్ మాట్లాడుతూ బర్ధన్ తన కుటుంబం కంటే పోరాటానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారన్నారు. జాతీయోద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు కమ్యూనిష్టు ఐక్యతను కృషి చేశాడన్నారు ఏఐటియుసి జిల్లా సమితి సభ్యుడు కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో నాయకులు విజయ్ కొండయ్య, భాస్కర్, సత్యనారాయణ, రోజ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కదంతొక్కిన ఆదివాసీలు



కరకగూడెం, జనవరి 2, మనం న్యూస్:మండల పరిదిలోని ఆదివాసి బహిరంగ సభ ఘనంగా నిర్వహంచారు. మంగళశారం ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో తొలుత ఆదివాసీలు పెద్ద ఎత్తున మండల పరిధిలోని బట్టుపల్లి గ్రామం నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కరకగూడెం తహసిల్ధార్ కార్యలయంలో వినతి పత్రం సమర్పించారు. బహిరంగ సభ ప్రాంగాణానికి చేరుకుని కొమరంభీం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బహిరంగ సభలో ఎటిఎ రాష్ట్ర కోశాదికారి చీమల సత్యం మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తక్షణమే తొలగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రలలో లంబాడీలు ఓసిలుగి బిసాలుగా ఉంటే తెలంగాణాలో మాత్రం ఆదివాసీలుగా చలామణీ అవుతున్నారని ఆదివాసీల కడుపు కొడుతున్నారని ఆర్ధికంగా రాజకీయంగా ఉద్యోగాల పరంగా ఆదివాసీలకు అందాల్సిన ఫలాలను మొత్తం దోచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వలస లంబాడీలను తక్షణమే ఎస్టీజాబితా నుంచి తొలగించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆదివాసీ ఐక్యవేదిక ఆద్వర్యంలో నిరసనలు దర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైన మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆచరణలో పెట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల జెఎసి అద్యక్షులు పోలేబోయిన గోపి, గౌరవ అద్యక్షులు సోలం రామారావు, రాష్ట్ర జెఎసి కార్యదర్శి కొర్స వెంకటేశ్వరదొర, రాష్ట్ర కార్యదర్శి తెల్లం రామారావు, ఎంహెచ్ డబ్ల్యూ కారం వెంకటేశ్వర్లు, కార్యదర్శి క్రిష్టయ్య, ఉద్యోగ సంఘాల ప్రదాన కార్యదర్శి గొంది వెంకటేశ్వర్లు స్ధానిక ప్రజాప్రతినిదులు ఎంపిపి కొమరం సమ్మక్క, ఎంపిటిసిలు విద్యా రామానాదం, తోలెం మాణిక్యం సర్పంచులు గొట్టం సమ్మక్క, వెంటేశ్వర్లు, శ్రీను, సూలమ్మ, తిరుపతయ్య, క్రిష్ణమూర్తి, నిర్మల, డోలి సంఘం అద్యక్షులు డిల్లీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఫ్యాబ్రిక్ పెయింటింగ్ శిక్షణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉమా నర్సింహరావు

మణుగూరు, జనవరి 2, మనం న్యూస్ : సింగరేణి సేవా సమిథి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రైల్వేస్టేషన్ పద్మగూడెంలో ఉచిత ఫ్యాబ్రిక్ శిక్షణ కేంద్రాన్ని సేవా అధ్యక్షురాలు చిలుకూరి ఉమానర్సింహరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా విచ్చేసి, మాట్లాడుతూ నిర్వస్థిత గ్రామల ప్రజల ముఖాలలో చిరునవ్వు చూడటమే సింగరేణి లక్ష్యమని దినికై నిర్వహిస్తున్న ఉచిత వృత్తి , విద్యా, శిక్షణ కేంద్రాలని సద్వినియోగ పరుచుకొని మహిళలు ఆర్ధిక స్వావలంభన దిశగా ముందడుగు వేయాలని ఆమె అన్నారు. సింగరేణి సేవా సమితి ఆ. ద్వర్యంలో ఇప్పటికే పెద్ద ఎత్తున టైలరింగ్, బొమ్మల తయారి, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, బ్యూటిషియన్, శారీరోలింగ్, డ్రైవింగ్, డీటీపీ, కంప్యూటర్ కోర్స్, సెల్‌ఫోన్ రిపేరింగ్ వంటి వృత్తి విద్యా శిక్షణలు ఇప్పించటం జరిగిందని , అనేక మంది యువతి, యువకులు, మహిళలు ఈ శిక్షణను సద్వినియెగ పరుచుకొని ఆర్ధికంగా పురోగతి సాధిస్తున్నారని ఆమె అన్నారు. అనంతరం ఏరియా పర్సనల్ మెనేజర్ రేవు సీతారాం మాట్లాడుతూ టైలరింగ్, ఫ్యాబ్రిక్ పెంయింటింగ్ శిక్షణలో శ్రద్దగా తర్ఫీదు పొందితే ఆసక్తి గల అభ్యర్దుల కోసం మరి కొన్ని శిక్షణా కేంద్రాలను మంజూరు చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి ఉషాశ్రీ, జాన్‌వెస్లీ, సేవా సభ్యులు , కార్యదర్శి ఎస్కే షాకీరా, ఎస్‌డి జమీలా బేగం, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ ఫ్యాకల్టీ ఉషాజ్యోతి, టైలరింగ్ ఫ్యాకల్టి సీహెచ్ సంధ్య, సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్‌డి నాసర్‌పాషా, గ్రామస్థులు వీరయ్య, పూనెం శ్రీను, వట్టం సీతారాములు, సుశీల, నర్సమ్మ, ఎస్ఎస్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దుమ్ము, ధూళితో చస్తున్నాం : గిరిజనుల ఆవేదన



అధికారులతో మాట్లాడుతున్న జడ్పిటిసి

టేకులపల్లి, జనవరి02, మనంన్యూస్; కోయగూడెం ఓసి నుండి తడికలపూడి రైల్వే ట్రాక్ వరకు బొగ్గు రవాణ చేస్తున్న విషయంలో దుమ్ము, ధుళితో ఇబ్బంది పడుతున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. కోయగూడెం ఓసి నుండి టేకులపల్లి మీదుగా తడికలపూడి రైల్వేస్టేషన్ వరకు నిత్యం వందలాది లారీలతో బొగ్గు రవాణ చేసి, రైల్వేట్రాక్ ద్యార రోజు ఒక ట్రాక్ పంపుటకు సన్నహలు చేస్తుంది. దీని విరమించుకోవాలని రైల్వేస్టేషన్ పరిధిలో గల తడికలపూడి, ఈర్యతండా కు చెందిన గిరిజనులు మంగళవారం పరిశిలనకు వచ్చిన రైల్వే అధికారులు, సింగరేణి అధికారులు వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రం స్ధానిక జడ్పిటిసి ఆధ్వర్యంలో గిరిజనులు అందజేశారు. ఈ రవాణ జరిగితే మా గ్రామాలను మరోచోటికి మార్చలని డిమాండ్ చేశారు. లేనిఎడలా దుమ్ము, ధుళితో శాషపోష వ్యాదులుకు గురైవుతామని అన్నారు. సింగరేణి యజమాన్యం రవాణ చేసే విషయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్ధానిక జడ్పిటిసి సభ్యులు లక్కినేని సురేందర్‌రావు, ఈర్యతండా, తావుర్యతండ గిరిజనులు పాల్గొన్నారు.



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న జడ్పిటిసి

టీపిటియఫ్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ



క్యాలెండర్, డైరీలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

టేకులపల్లి, జనవరి02, మనంన్యూస్; మండలంలోని టేకులపల్లి ప్రాధమిక పాఠశాల ఆవరణంలో మంగళవారం టీపిటీయఫ్ మండల అధ్యక్షులు తాటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపిటీయఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు , ఆడిట్ కమిటి కన్వినర్ బ్రహ్మాచారి, టీపిటియఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్, ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి కమిషన్‌ను నియమించాలని, పండిట్ పిఈటి పోస్టులను అప్‌గ్రెడ్ చేయాలని , ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధులు సంఖ్య తక్కువ ఉన్నారనే కారణంతో ముసివేయారాదు, సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాధన కార్యదర్శి హరిలాల్, రాముర్తి, రాములు, మౌలనా, రమణ, దామోదర్‌రావు, వెంకటేశ్వర్లు, రామరాజు, రాంకిషన్, భాస్కర్‌రావు, లక్ష్మ, సుమలత, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల విక్రయాలను ఆధార్‌తో అనుసంధానం చేయాలి : ఏవో



ములకలపల్లి, జనవరి 2 మనం న్యూస్ : రైతులకు అందించే వ్యవసాయ ఎరువుల క్రయ, విక్రయాలన్నీ ఆధార్ అనుసంధానంతోనే జరగాలని మండల వ్యవసాయాధికారిణి కరుణామయి అన్నారు. ములకలపల్లిలోని ఎరువుల దుకాణాలను మంగళవారం ఆమె సందర్శించి దుకాణాల్లో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రాలను పరిశీలించారు. ఎరువుల సబ్సిడీలో జరుగుతున్న అవకతవకలను నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువుల క్రయ, విక్రయాలను ఆధార్‌తో అనుసంధానం చేశామన్నారు. ప్రతి దుకాణదారుడు తప్పనిసరిగా రైతులకు సంబంధించిన ఆధార్‌కార్డును అనుసంధానం చేసి వాటిని వారికి విక్రయించాలని సూచించారు. ఎరువుల విక్రయాల్లో ఎలాంటి అవకతవకలు జరిగినా దుకాణదారునిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఎరువుల దుకాణదారులు ఉన్నారు.

టిఆర్ఎస్ పార్టీలో భారీ చేరిక



అశ్వాపురం జనవరి 2 మనం న్యూస్: అశ్వాపురం మండలంలోని టిడిపి,సిపిఐ పార్టీలకు చెందిన ముఖ్యనేతలు టిడిపి మాజీ మండల అధ్యక్షుడు సూదిరెడ్డి గోపాలకృష్ణరెడ్డి,టిడిపి కార్యదర్శి ఐత్తం సత్యనారాయణ,సిపిఐ ముఖ్యనేత కొడాలి వెంకటేశ్వరరావు,మరియు 20మంది ముఖ్య కార్యకర్తలు,నాయకులుమంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల అధ్యక్షుడు కందుల కృష్ణార్జునరావు,జాలె రామకృష్ణారెడ్డి,గజ్జల లక్ష్మారెడ్డి,మరియు తెరాస పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ కోరుతూ దీక్ష



జూలూరుపాడు, జనవరి 02: మనం న్యూస్: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ మరో ఉద్యమానికి సిద్ధమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ ఉపవాస దీక్షకు మద్దతుగా నేటి నుంచి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో దీక్షలు చేపడుతున్నట్లు మంగళవారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెంగల గురునాధం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఎమ్మార్పీఎస్ సోదరులను, ప్రజా స్వామ్యవాదులను, అఖిలపక్ష పార్టీల నాయకులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గార్లపాటి రాంబాబు, మండల ప్రెసిడెంట్ సిద్దెల వెంకన్న,నేలాల నరసింహారావు, కాకటి గోపీ, గోలి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుస్తుల పంపిణీ

జూలూరుపాడు, జనవరి 02: మనం న్యూస్: జూలూరుపాడు మండల కేంద్రంలో క్రీస్తు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం స్వచ్ఛంద సేవాసంస్థ ప్రెసిడెంట్ బ్రదర్ శామ్యేల్‌రాజు, మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ రామ్‌చంద్రపాల్ చేతుల మీదుగా నిరుపేదలకు దుస్తుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జయపాల్, ఎమ్.ఎహేజ్కేల్, దానయేలు, ఆనందరావు, సెయింట్‌పాల్, శ్రీకాంత్, ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

ఎ.బి.బర్ధన్ ఆశయ సాధనకై ఉద్యమించాలి



జూలూరుపాడు, జనవరి 02: మనం న్యూస్: మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎ.బి.బర్ధన్ ద్వితీయ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల సమస్యల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన కామ్రేడ్ బర్ధన్ ఆశయాల సాధనకై నేటి యువతరం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు యల్లంకి మధు, చింతా స్వరాజ్యరావు, దేవినేని జనార్ధన్, షేక్.చాంద్‌పాషా, షేక్. నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

వైరా రిజర్వాయర్‌ను సాగర్ జలాలతో నింపాలి

వైరా జనవరి 02 మనం న్యూస్ : వైరా రిజర్వాయర్‌ను సాగర్ జలాలతో నింపాలని వైరా మండల తెలుగు రైతు సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం తెలుగు దేశం పార్టీ కార్యాయంలో ఆ సంఘం మండలాధ్యక్షులు కొండెదెణ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చెరుకూరి చలపతిరావు చింతనిప్పు మురళీధర్‌రావు, మాట్లాడుతూ రబీ సాగుకి నీరు ఇచ్చే క్రమంలో వైరా రిజర్వాయర్ నీటి మట్టం అడుగంటే పరిస్థితి ఏర్పాడిందని తక్షణమే వైరా రిజర్వాయర్‌కి సాగర్ జలాలతో నింపాలని వారు డిమాండ్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సమావేశంలో మాజీ సొసైటి అధ్యక్షులు మందడపు మధుసూధన్‌రావు, మోత్కూరి వెంకటేశ్వరరావు, నరసింహారావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కిలారు సురేందర్, తెలుగు యవత అధ్యక్షులు రాయల నారాయణరావు, పాల్గొన్నారు.

అధికార అహంతో నియంతపాలన సాగిస్తున్న కేసీఆర్



కొత్తగూడెం టౌన్, జనవరి 02, మనంన్యూస్: అధికార అహంకారంతో నియంత పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండలం గరీబ్ పేట గ్రామపంచాయితీ మేషన్ కాలనీలో జరిగిన పంచాయితీ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడున్నరేళ్ల పాలనలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ముప్పుతిప్పలు పడుతొందని, అభివృద్ధి ముసుగులో అవినీతి రాజ్యమేలుతోందని విమర్శించారు. అనేక సమస్యలతో భాదపడుతున్న శ్రమజీవులు రోడ్ల పైకి వచ్చి ఆందోళన చేస్తుంటే వారి పై లాఠీచార్జీ,నిర్బంధాలకు పూనుకుంటున్నారన్నారు. బంగారు తెలంగాణలో రైతే రాజంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు దర కల్పించలేని దుస్థితి నెలకొందన్నారు. తెరాసాలో పాలనలో ప్రజలు సంతోషంగా లేరని, టిఆర్ఎస్ మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మాత్రమే సంతోషంగా ఉన్నారన్నారు. కేవలం మాటలతో కడుపు నింపుతూ హామీలు నెరవేర్చడం లేదన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు, మూడు ఎకరాల భూమి పథకం అమలు చేయాలని, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి గ్రామాల్లో త్రాగునీరు, అంతర్గత రోడ్లు, విద్యుత్ సౌకర్యం, పారిశుద్ధ్య సమస్యను సరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామిల అమలుకోసం ప్రజలు చైతన్యవంతమై ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.గ్రామ కార్యదర్శి విజయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు కంచర్ల జమలయ్య, కొండయ్య, భాస్కర్, సత్యనారాయణ, రోజ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుడిని నిరాశ్రయుడ్ని చేసిన అధికార పార్టీ నాయకుడు

- రోడ్డుకు దూరంగా ఉన్న అడ్డువచ్చిందని గది తొలగింపు
- కార్పోరేషన్ అధికారుల దృష్టికి తేకుండానే సొంత నిర్ణయం



కూలీన గది చూపిస్తున్న వికలాంగుడు మల్లెంపల్లి రమేష్

ఖమ్మం జనవరి 02, మనం న్యూస్; ఖమ్మం నగరంలోని 12 డివిజన్‌లో నివాసం ఉంటున్న మల్లెంపల్లి రమేష్ అనే వికలాంగుడు రోడ్డు పక్కనే గత పదిహేను సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. గత నెల 06 తేదిన కార్పోరేటర్‌కు చెందిన మనిషినంటూ రొడ్డుపక్కన ఉన్న గదిని జెసిబితో కూల్చివేశారు. ఈ సంఘటన లేటుగా వెలుగులోకి రావడంతో బాదితుల ఏవరు న్యాయం చేయలేకపోయారు. వ్యక్తిగత కక్ష తో తన గదిని కూల్చివేశారని బాదితుడు అవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతనని నేను చెప్పిందే శాసనం మని బెదిరిస్తూ తనపై ఎన్నో సార్లు దాడికి ప్రయత్నించాడని తెలిపాడు. బాదితుడు తెలిపిన వివరాలు ఉన్నాయి. తన కూతురుకి బాగోలేదని హాస్పటల్ లో చేర్పించడంతో సమయం చూసుకొని 15 యేళ్ల క్రితం కట్టుకున్న గదిని కొంచెంకూడా కనికరం లేకుండా కూల్చేశాడని ఆయన తెలిపాడు. తక్షణమే అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని తనకు నివాసం ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటివరకు ఆ గదికి కరెంటు బిల్లు కడుతునే ఉన్నానని తెలిపారు. కార్పోరేషన్ అధికారుల దృష్టి సారించ కుండానే నిర్ణయం తీసుకున్నాడని తెలిపారు.

అన్నం సేవా ఫౌండేషన్‌కు మతిస్థిమితం లేని మహిళ తరలింపు

కొణిజర్ల జనవరి 2, మనం న్యూస్ : కొణిజర్ల మండలం తనికెళ్లలోని బ్రౌన్స్ కాలేజీ వద్ద తచ్చాడుతున్న గుర్తు తెలియని మతిస్థిమితంలేని మహిళను అన్నం సేవా ఫౌండేషన్‌కు సభ్యులు మంగళవారం తరలించారు. కాలేజీ వద్ద వాహనాలకు ఎదురుగా వెళ్తూ ద్విచక్రవాహనదారులపై రాళ్లు విసరుతుండగా స్థానికులు భయపడి కొణిజర్లకు చెందిన అన్నం సేవా సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకుని ఆ మహిళను చేరదీసిపోలీస్ స్టేషన్‌లో హాజరు పరిచి ఖమ్మంలోని అన్నం సేవా ఫౌండేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కొత్తపల్లి నాగేశ్వరరావు, ఎస్‌కె ఘని, కొత్తపల్లి సైదులు, చల్లా వీరన్న, అశోక్, ఏ.సుమన్ తదితరులు పాల్గొన్నారు.



మతిస్థిమితం లేని మహిళతో అన్నం సేవా సభ్యులు

ఘనంగా తిరువీదుల సేవ

సత్తుపల్లి జనవరి 02 మనం న్యూస్; పట్టణ పరిదిలోని గీతా మందిరంలో ధనుర్మాస మెత్సవంలో బాగంగా శ్రీరామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళా శాసనములతో 02012018 మంగళవారం ఉదయం 8 గంటలకు రామానుజస్వామి వారి తిరువీదుల సేవ,18వ పాసుర సందర్బముగా గాజుల ఉత్సవము ఆలయ అర్చకులు పి.రంగాచారి, ఆలయ కమిటి, బక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా టీటీడి అద్యాపక స్వామి పి.గిరిదరాచార్యులు, సుమారు 250 మంది భక్తులు పాల్గొన్నారు.

సీఐ చొరవతో రోడ్డుపై ఇసుక తొలగింపు


రోడ్డుపై ఉన్న ఇసికను తొలగిస్తున్న దృశ్యం

మధిర, జనవరి 2, మనం న్యూస్ : మధిర ఆర్‌వోబి పైన ప్రమాదకరంగా ఉన్న ఇసికను సిఐ సిహెచ్. శ్రీధర్ ముందుచూపుతో ప్రమాదాలు కాకుండా చొరవతీసుకొని తొలగించారు. గత నెల 31వ తేదిన మధ్యాహ్నం ఆర్‌వోబిపై యాక్సిడెంట్ జరిగి ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలు పాలయ్యారు. ప్రమాదం జరిగిన స్థలంలో రక్తంపడటంతో కనపడకుండా కొందరు దానిపై మట్టిని, ఇసికను పోశారు. ఆర్‌ఓబిపై పోసిన ఇసిక ప్రమాదకరంగా మారిందని, తిరిగి అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు వాహనదారులు సోషల్ మీడియా ద్వారా సిఐ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి అక్కడ ఉన్న ఇసికను వెంటనే తొలగించే ఏర్పాట్లు చేశారు. సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని తెలుసుకొని వెంటనే స్పందించి ఇసికను తొలగించినందుకు మధిర సిఐ సిహెచ్. శ్రీధర్‌కు పలువురు వానహదారులు అభినందనలు తెలిపారు.

పీడిత ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న సీపీఐ



సత్తుపల్లి జనవరి 02 మనం న్యూస్;మంగళవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా నేతాజీ రోడ్డులో సిపిఐ జెండా ఎగురవేసారు అనంతరం శాఖ మహసభ నిర్వహించి నూతన కమిటిని ఎన్నుకున్నారు ఈ కమిటికి నేతాజీ రోడ్డు కార్యదర్శిగా దాచేపల్లి కళ్యాణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది , ఈ సందర్భముగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 25వ తేదిని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏర్పడిందని దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం దున్నేవాడికే భూమి కావాలని నాటి నైజామ్‌కు వ్యతిరేకంగా పోరాడింది సిపిఐ అన్నారు 4 వేల మంది ప్రాణాలు అర్పించి 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి డియన్ చారి,మండల కార్యదర్శి టి.యోబు,శాఖ కార్యదర్శి డి.పవన్,రవి,మారేశ్వరరావు, పుల్లయ్య.మల్లయ్య ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సకలజనుల సమస్యలే టీమాస్ సమరం : టీమాస్

కారేపల్లి జనవరి 2, మనం న్యూస్ : సకల జనుల సమస్యలపై టీమాస్ సమరం చేయనుందని టీ మాస్ జిల్లా నాయకులు కె.నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ల సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘటితం ద్వారా సమస్యల పరిష్కరిం చుకోగలుగుతామని ఆర్యోకార్యకర్తలు నిరూపించారన్నారు. నిర్భాందాలు ఎదురించి ప్రభుత్వ మెడలు వంచి గౌరవవేతనాన్ని పెంచుకో గల్గిగారంటే ఐక్యత ద్వారా సాధ్యమైందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు, కనీస వేతన చట్టం అమలు వంటి సమస్యలపై టీమాస్ ఉద్యమం చేయనుందని పేర్కొన్నారు. పీడిత ప్రజల సమరాన్ని విస్తృతంచేయటానికి సామాజిక సంఘాల ఐక్య వేదిక(టీమాస్) ఏర్పడిందన్నారు. టీమాస్ ద్వారా బహుజనుల సమస్యలపై సమరం చేయనున్నట్లు తెలిపారు. టీమాస్‌లో అన్ని వర్గాలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి కె.నరేంద్ర, హెల్త్‌వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లెబోయిన రాధ, మండలనాయకులు వాంకుడోతు కమల, ల్లి శారద, పద్మ, కళ్యాణి, దేవకరణ తదితరులు పాల్గొన్నారు.

ఆశా అనాథ శరణాలయంలో అన్నదానం

సత్తుపల్లి జనవరి 02 మనం న్యూస్;పట్టణ పరిదిలోని ఎన్‌టీఆర్ కాలని, కొత్తూరు గ్రామాల మధ్య ఉన్న ఆషా అనాదశరణాలయంలో చైతన్య మహిళా మం డలి అధ్యక్షురాలు డాక్టర్ మట్టా ఆరోగ్యం అనాధ పిల్లలకు ఒక రోజు భోజన సౌక ర్యం కల్పించి అనాధలకు పండ్లు ,బ్రెడ్లు, పంపిణీ చేశారు అదేవిధంగా ఎన్టీఆర్ కాల ని, కొత్తూరు గ్రామాలలో ఉన్న చర్చీలలో ప్రార్దనా కార్యక్రమాలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలకు ఇటువంటి సేవలందించడం ప్రతి ఒక్క మనిషి భాధ్యత అన్నారు ఈ కార్యక్రమం లో కుమారి.మేరి,చిట్టెమ్మ,రమణి,పద్మ,లల్లి,అలెఖ్య,సరోజిని తదితరులు పాల్గొన్నారు

పార్కును సందర్శించిన అధికారులు

ఖమ్మం జనవరి 02, మనం న్యూస్; ఖమ్మం నగరంలో త్వరలో ప్రారంభించ నున్న అర్బన్ పార్కును మంగళవారం జిల్లా ఫారెస్టు అధికారి సునీల్ హెరామత్, కార్పోరేషన్ కమీషనర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించారు. పార్కుకు రానున్న ప్రజ లకు ఎలాంటి అవసరాలు అవసరమో వాటిపై చర్చించారు. ముఖ్యంగా పార్కులో మరుగుదొడ్ల ని ర్మాణం, సైక్లింగ్,వాకింగ్‌ల కోసం ట్రాక్‌ను, త్రాగునీరు, విద్యుత్, సేదతీరేందుకు ఏర్పాట్లను త్వరలో పూర్తి చేయాలని వారు నిశ్చయించుకున్నారు. వీటిని ఒక్క నెల రోజులో పూర్తి చేసి పార్కును వచ్చే నెలలో ప్రారంభించాలని భావించిన్నట్లు తెలిపా రు. అనంతరం అక్కడే ఉన్న నర్సరీని పరిశీలించారు. అంతే కాక పార్కులో ఇద్దరు అధికారులు సైక్లింగ్ చేసి చూశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

జఫర్‌గడ్, జనవరి 2, మనం న్యూస్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అప్పుడే అన్ని రంగాల్లో అవకాశాలను అం దిపుచ్చుకుంటారని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. మండలంలోని తిమ్మంపేట్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను మంగళవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మంద రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని దేశ అభివృద్ధిలో విద్యార్థులు పాత్ర ఎంతో కీలకమైందన్నారు. దేశ నిర్మాణం తరగతి నుండే ప్రారంభం అవుతుందన్న ఆయన విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేది ఉపాధ్యాయులే అన్నారు. బాల బాలికల్లో పోటీతత్వం ఉండాలని అందులో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు పోయేందుకు అంకితభావంతో లక్ష్య సాధనకు పాటుపడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా క్రీడాకారులను ఎంతో ప్రోత్సహిస్తుందని ఉదాహరణకు సానియామిర్జా, పివి సింధులే నని తెలిపారు. క్రీడలు మానసికోల్లాసానికి, దేహ దారుఢ్యానికి తోడ్పడుతాయన్నారు. చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని ఉద్యోగాలు పొందడానికి స్పోర్ట్స్ కోటా ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రహరి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపిటీసి మల్లం శ్రీనివాస్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సిడిఎఫ్ నిధుల నుండి 5లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన మండలంలోని తమ్మడపల్లి (ఐ)లో ఎంఎల్‌సి నిధులతో 14.85 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాజయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ కొత్త రాజమణి రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఎంపిపి గుజ్జరి స్వరూప, మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, ఎంపీటీసి కొడారి లక్ష్మీ, పిఏసిఎస్ చైర్మన్ సోమిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, ఉప్పుగల్లు సర్పంచ్ గాదెపాక చిరంజీవి, తహసీల్దార్ మనోహరాచారి, ఎంపిడివో రవీందర్, ఎంఈవో బత్తిని కోఆప్షన్ సభ్యుడు నజీర్, పీఆర్ ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడలు సంతోషంతో పాటు సామర్థ్యాన్ని ఇస్తాయి

ఖమ్మం అర్బన్, జనవరి 02, మనం న్యూస్; క్రీడలు సంతోషంతో పాటు సామర్ధ్యాన్ని ఇస్తాయని ఖమ్మం రూరల్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ పి.నరేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని జుజ్జురు సారాయ్య క్రీడా ప్రాంగణం(పెవిలియన్ గ్రౌండ్‌లో) తెలంగాణ నాల్గవ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలను ఆయన ముఖ్యతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజకీయంగా విద్యాపరంగానే కాక క్రీడల్లో కూడా ముందున్న జిల్లా ఖమ్మం జిల్లా అన్నారు. మొదటి నుండి క్రీడలను ప్రోత్సహించడంలో పోలీస్ శాఖ ముందుందన్నారు. క్రీ డలను ప్రోత్సహించడమే కాక అనేక టోర్నమెంటులను నిర్వహించిన ఘనత పోలీస్ శాఖదన్నారు. అనంతరం బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నరేన్ హైజక్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను ఖమ్మం లో నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి జాతీయ పోటీలకు ఎంపిక చేయను న్నట్లు ఆయన తెలిపారు. అనంతరం బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాలనుండి 300 మంది క్రీడాకారులు కోచ్‌లు టీం మేనేజర్లు 100 మంది పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులకు మరియు అఫిషల్స్‌కు ప్రముఖ లాడ్జిల్లో ఉచిత భోజన ఏర్పాట్లు చేసిన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ దీపక్ చౌదరి,సిఐ రాజిరెడ్డి, నాగేంద్రచారి, జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, సెలక్షన్ కమిటీ మెంబర్ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ముసలం

● పొసగని భట్టి, రేణుక వర్గీయుల పొత్తు

బోనకల్ జనవరి 2, మనం న్యూస్ : బోనకల్ కాంగ్రెస్ పార్టీ మంగళవారం మండల కాంగ్రెస్ ఇన్‌చార్జి నియామకం విషయంలో గందరగోళంగా మారింది. వచ్చే పంచాయతీ, ఎంఎల్‌ఏ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్‌ను మండలంలో గాడిలో పెట్టేందుకు భట్టి ఆదేశంతో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించేందుకు మంగళవారం సమావేశమయ్యారు. పదవుల విషయంలోనూ భట్టి అను చరుడైన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డికే బోనకల్ మండల కాంగ్రెస్ ఇన్‌చార్జి పదవి ఇవ్వాలని చూడడంతో రేణుక వర్గీయులైన పైడిపల్లి కిషోర్ వర్గీ యులు వ్యతిరేకించారు. అన్ని పదవులూ వారికే కాకుండా మండల వాసులకు ఇన్‌చార్జి విషయంలో ప్రాధాన్యత ఇవ్వాలని కిషోర్ అన్నారు. అధికార పార్టీలో గ్రూపుల లొల్లి, విపక్షమైన కాంగ్రెస్‌లోనూ బోనకల్ మండలంలో కొనసాగుతుండడనడానికి ఇది నిదర్శనం. పార్టీ ప్రతిష్టను పెంచే పదవుల విషయంలో ఒక్కరికే రెండు, మూడు పదవులు కాకుండా మండల సీనియర్ నాయకులకు కూడా సముచిత స్థానం కల్పించాలని కార్యకర్తలు కోరుతున్నారు.

బనిగండ్లపాడులో ఆశా దినోత్సవం

ఎర్రుపాలెం జనవరి 2, మనం న్యూస్ : బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాజుగారి ఆధ్వర్యంలో ఆశాదినోత్సవాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో టిబి వ్యాధి గురించి వివరిస్తూ రెండు వారాలకు మించి దగ్గుతూ కూడిన జ్వరం ఉంటే దానిని టిబిగా అను మానించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కళ్లె పరీక్ష చేయించుకోవాల న్నారు. వ్యాధి నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా మందులు వాడా లన్నారు. టిబి మదులు గతంలో వారానికి మూడు రోజులు మాత్రమే మింగేవారన్నారు. నూతనంగా వచ్చిన మందులు ప్రతి రోజూ మింగా లని, అది కూడా రోగి బరువును బట్టి మోతాదు నిర్ణయించడం జరి గిందని, ఆర్‌సి-1 అయితే ఆరు నెలలు మింగాలని, ఆర్‌సి-2 అయితే 8 నెలలు మింగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, సిహెచ్‌ఓ ప్రసన్నకుమారి, హెచ్‌ఓ సదాశివరావు, హెచ్‌ఎస్‌లు లంకా కొండయ్య, జయలక్ష్మీ, లక్ష్మీకాంతమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ శాయిరెడ్డి, సుధాకర్, ఏఎన్‌ఎంలు రత్నమ్మ, సరళ, రాణి, భవాని, ఇందిర, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఓడిఎఫ్‌గా మామునూరు పంచాయతీ

ఎర్రుపాలెం జనవరి 2, మనం న్యూస్ : మామునూరు పంచాయ తీలో జరిగిన గ్రామ సభలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఇఓఆర్‌డి రాంబాబు ఆధ్వర్యంలో గ్రామాన్ని ఓడిఎఫ్ గ్రామంగా ప్రకటించారు. ఈ గ్రామంలో 145 మరుగుదొడ్లు నిర్మించారు. ఎంతో పట్టుదలతో సర్పంచ్ గూడూరు రమణారెడ్డి ఆధ్వర్యంలో త్వరగా పూర్తి చేయించారు. దీంతో ఓడిఎఫ్ గ్రామంగా ప్రకటించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిటిసి శారమ్మ, ఏపిఓ కృష్ణ, మోహన్‌రావు, హరి, వార్డు సభ్యులు మారబత్తుల వెంకన్న, వేమిరెడ్డి వెంకట్రావమ్మ, ఉపసర్పంచ్ దంతాల కృష్ణయ్య, వంగల రామకృష్ణ, ఎస్‌కె నన్నెసాహెబ్, ఎస్‌కె సుభాని, కోటా రమాదేవి, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, తదిత రులు పాల్గొన్నారు.

అభివృద్ధి నివేదికలను త్వరితగతిన అందించండి



కొత్తగూడెం, జనవరి 02, మనంన్యూస్: 2018జనవరి 26న గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రసంగం కాఫీ ఏర్పాటు చేయవల్సి ఉన్నందున అభివృద్ధి నివేధికలను నిర్ధేశించిన గడువులోగ అందించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో కలెక్టర్ అభివృద్ధి పనులను సమీక్షించారు. 2017 ఏప్రిల్ మాసం నుండి డిసెంబర్ 2017వరకు వివిధ శాఖలు అమలు చేసిన అభివీద్ధి పధకాలను ఒక పేజి మించకుండా తెలుగులో రూపోందించి ఇవ్వాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. జనవరి 26న జరిగే గణతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా ప్రగతిని వివరి ంచవల్సి ఉన్నందున 2017లో చేపట్టిన అభివృద్ధి పథకాల సమగ్ర వివరాలను నివేధిక రూపంలో ఈ నెల 10వ తేదీలోగా జిల్లా పౌరసంబంధాల అధికారికి అందచేయాలని కలెక్టర్ సూచించారు.

మర్యాదపూర్వకంగా కలసిన అంతర్జాతీయ మానవహక్కుల కమీషన్

నూతన సంవత్సర సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్తగూడెం డిఎస్పీని, త్రిటౌన్ సి.ఐ ను, ట్రాఫిక్ ఎస్సై ను కలిసి పూల బొకే ఇచ్చి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటి తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు గద్దల రమేష్, జిల్లా ఉపాధ్యాక్షులు, కళ్యాణి రామక్రిష్ణ, రంజిత్,



గద్దల కోటేశ్వరరావు, జానకి రాం, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

మూకమామిడి ప్రాజెక్టు పరిశీలించిన ఎమ్మెల్యే తాటి



మూకమామిడి ప్రాజెక్టు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తాటి

ములకలపల్లి, జనవరి 2 మనం న్యూస్ : మండలంలోనే మధ్యతరహా ప్రాజెక్టుగా ఉన్న మూకమామిడిని అశ్వారావుపేట ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు మంగళవారం సందర్శించారు. ఈ ప్రాజెక్టు మరమ్మతులకు గాను ట్రిపులార్ కింద రూ.9.14 కోట్లు ఇటీవల మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే ప్రాజెక్టు అభివృద్ధిపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ రాష్ట్రంలో సాగునీటి వనరుల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయలను వెచ్చించి ఎన్నో ప్రాజెక్టులతో పాటు మిషన్ కాకతీయ కింద చెరువులు, కుంటలు అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు. అందులో భాగంగానే మూకమామిడి ప్రాజెక్టుకు రూ.9 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని, ఇందుకు అవసరమైన నిధులను కేంద్రం నుంచి రాబట్టనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ కీసర లక్ష్మి, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ తానం లక్ష్మి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలకుర్తి ప్రసాద్, టీఆర్ఎస్ నాయకులు ఇమ్మడి రామకృష్ణ, నందమూరి సురేష్, కె.వెంకటేశ్వర్లు ఉన్నారు.

స్వచ్ఛ మధిర కోసం కృషి చేయాలి : ఛైర్‌పర్సన్ నాగరాణి



మధిర పట్టణంలోని వార్డుల్లో పర్యటిస్తున్న ఛైర్‌పర్సన్ మొండితోక నాగరాణి

మధిర, జనవరి 2, మనం న్యూస్ ః స్వచ్ఛ మధిర కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మ ధిర నగర పంచాయితీ ఛైర్‌పర్సన్ మొండితోక నా గరాణి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 13, 14, 15, 16 వార్డుల్లో ఆమె పర్యటించి ఆ ప్రా ంతాల వారితో పారిశుధ్యంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మధిర నగర పం చాయితీని స్వచ్ఛ మధిరగా తీర్చిదిద్దుకుందా మన్నారు. ప్రతీ ఒక్కరూ చెత్తను రోడ్డుపై వేయ కుండా చూడాలని కోరారు. సిబ్బంది ఇంటింటి వస్తారని వారికి ఆ చెత్తను ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలత్లోని సమస్యలు తెలుసుకొని తక్షణ పరిష్కార దిశగా సానిటేషన్ సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధ ంగా చర్యలు చేపట్టారు. గత నెల 30వ తేది నుండి జనవరి 3వ తేది వరకు ప్రతీ వార్డులో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. వార్డు ల్లో వచ్చే సమస్యలను పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొంది స్తున్నట్లు ఆమె తెలిపా రు. ఆమె వెంట వార్డు ల్లో పర్యటించిన వారి లో కమీషనర్ యం. దేవేందర్, కౌన్సిలర్లు ములకలపల్లి వినయ్ కుమార్, బొడ్డు శ్రీనివాసరావు, మునుగోటి నాగ లక్ష్మి, గుండెమెడ పావని, టిఆర్ఎస్ నాయకులు మొండితోక సుధాకర్, కోనా ధనికుమార్, గుం డెమెడ బాలాజి, టిడిపి నాయకులు వీరమాచినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా పడిపూజ కార్యక్రమం



మణుగూరు, జనవరి 2, మనం న్యూస్ : మణుగూరు మండలంలోని శివలింగపురం గ్రామంలో కేతమల్ల రమణయ కన్నె స్వామి స్వగృహంలో శివాలయం పీఠం యాకయ్య గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మహాపడిపూజ కార్యక్రమాన్ని అత్యతం వైభవంగా నిర్వహించారు. ఈ పడిపూజా కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గోన్నారు. పుసులురి శ్రీనివాస్, గురుస్వామి, కామాద్రి ప్రశాంత్, కామిశెట్టి శ్రీనివాస్, తనుగుల క్షనివాస్, గురుస్వామి, చిర్ర శ్రీనివాస్ గురుస్వామి, టీఆర్‌యస్ మండల కార్యకర్తలు పాల్గోన్నారు.

6,7,8 తేదీలలో రాష్టస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు



మణుగూరు, జనవరి 02, మనం న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో 30.12.2017 వ తేదిన జరిగినటువంటి జిల్లా స్థాయి జూనియర్, సబ్ జూనియర్ విభాగంలో జరిగి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల యందు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం చదువుతున్న డి.నరేందర్, బి.మహేష్, వై. ప్రవీణ్‌లు జూనియర్ విభాగంలో ఎంపికైనట్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. వీరు జనవరి 6,7,8 తేదిలలో గోదావరిఖని యందు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపికైన విద్యార్థులు పాల్గోనున్నట్లు వారు తెలిపారు. కళాశాల ప్రిన్స్‌పల్ డాడటెమాజి, వ్యాయామ ఉపాధ్యాయులు యం.రాకేష్, , అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా కొత్తగూడెం జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.సైదులు, మణుగూరు వెయిట్ లిఫ్టింగ్ కోచ్ రాము కూడా వీరిని అభినందించారు.